


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 06-04-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 176 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## బాబు జగ్జీవన్‌కు సీఎం జగన్ నివాళి



అదిమూలపు సురేష్, ఎమ్మెల్యే మేరుగ నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను సీఎం జగన్ గుర్తు చేసుకున్నారు. 'స్వాతంత్ర్యోద్యమ నేత, సంస్కరణవాది బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి. పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిది' అని సీఎం జగన్ ట్వీట్ చేశారు.

విజయవాడ: సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ రామవరప్పాడులో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఎండీ శామ్యూల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

అమరావతి: బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రులు విశ్వరూప్,

ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశానికి బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం అన్నారు. దళితుల సంక్షేమానికి కృషి చేసిన గొప్ప నాయకుడు జగ్జీవన్‌రామ్ అని తెలిపారు. బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను ముందుకు

తరువాయి 2లో..

## కొవిడ్ ఉద్ధృతి.. మరోసారి సీఎంలతో మోదీ భేటీ



దిల్లీ: దేశంలో కరోనా మహమ్మారి మళ్లీ పంజా విసురుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమా వేశం కానున్నారు. ఏప్రిల్ 8న గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎంలతో భేటీ కానున్న ప్రధాని.. కొవిడ్ తాజా పరిస్థితులు, వ్యాక్సినేషన్ సంబంధిత అంశాలపై చర్చించ నున్నట్లు పీఎంవో వర్గాలు వెల్లడించాయి.

కరోనా పరిస్థితులపై మోదీ.. సీఎంలతో సమావేశం నిర్వహిస్తుం డటం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. గతేడాది కరోనా ఉద్ధృతి సమయం లోనూ పలుమార్లు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రధాని.. ఈ ఏడాది జనవరిలో టీకా పంపిణీ ప్రారంభానికి ముందు కూడా సీఎంలతో సమావేశమయ్యారు. ఆ తర్వాత మార్చి 17న కూడా ముఖ్యమంత్రులతో సమీక్ష నిర్వహించిన మోదీ.. వ్యాక్సినేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు.

దేశంలో కరోనా రెండో ఉద్ధృతి తీవ్ర రూపం దాలుస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ఆదివారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. కరోనా కట్టడికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఐదంచెల వ్యూహాన్ని అమలు చేయాలని ప్రధాని ఈ సందర్భంగా నిర్దేశించారు. టెస్టింగ్ (పరీక్షలు జరపడం)బీ ట్రేసింగ్ (బాధితులకు సన్నిహితంగా మెలిగినవారిని గుర్తించడం)బీ ట్రీట్‌మెంట్ (చికిత్సలు)బీ కొవిడ్ జాగ్రత్తలు, నిబంధనలను పాటించడంబీ వ్యాక్సినేషన్.. ఈ పంచముఖ వ్యూహాన్ని అత్యంత నిబద్ధతతో, కట్టుదిట్టంగా అమలుచేస్తేనే మహమ్మారి నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## ఏపీ అమర జవాన్ల కుటుంబాలకు రూ.30లక్షలు ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం జగన్



అమరావతి: ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన మావోయిస్టుల దాడి ఘటనలో జవాన్ల మృతి ఘటనపై ఏపీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జవాన్ల కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఏపీకి చెందిన అమర జవాన్ల కుటుంబాలకు రూ.30లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు

తరువాయి 2లో..

## ఏపీలో కొత్తగా 1,326 కరోనా కేసులు

అమరావతి: ఏపీలో కరోనా తీవ్రత కొనసాగుతోంది. కొత్తగా 1,326 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజు వ్యవధిలో 30,678 నమూనాలను పరీక్షించగా తాజా కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో రాష్ట్రంలో కొవిడ్ కేసుల సంఖ్య 9,09,002కి చేరింది. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 282, అత్యల్పంగా పశ్చిమగోదావరి జిల్లాలో ఒక కేసు నమోదయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బులెటిన్ విడుదల చేసింది.

24 గంటల వ్యవధిలో కరోనా చికిత్స పొందుతూ ఐదుగురు మృతిచెందారు. కృష్ణా జిల్లాలో ఇద్దరు, అనంతపురం, చిత్తూరు, గుంటూరు జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. తాజా లెక్కలతో రాష్ట్రంలో ఇప్పటి వరకు కరోనాతో మృతిచెందిన వారి సంఖ్య 7,244కి చేరింది. ఒక్కరోజులో 911 మంది కరోనా

తరువాయి 2లో..

## తిరుపతి ఉపఎన్నికలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం

### మంత్రి కురసాల కన్నబాబు



కాకినాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి టీడీపీకి భయం పట్టుకుందని.. అందుకే పరిషత్ ఎన్నికల నుంచి ఆ పార్టీ పారిపోయిందని వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తిరుపతి ఉపఎన్నికలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం అయిపోయిందని.. టీడీపీ,

తరువాయి 2లో..

## ఇంటి వద్దకే సంక్షేమాన్ని చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది





నెల్లూరు: ఇంటి వద్దకే సంక్షేమాన్ని చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మంత్రులు అన్నారు. తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వెంకటగిరి నియోజకవర్గం సైదాపురంలో నిర్వహించిన 'శంఖారావం' బహిరంగ సభలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి, నారాయణస్వామి, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికల్లో చేతులెత్తేయాలని మేం చెప్పలేదు..**

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రజా విశ్వాసం కోల్పోయిందన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో చేతులెత్తేయాలని తాము చెప్పలేదని.. పల్లె, నగర పోరులో ఫలితాలు చూసి టీడీపీకి భయం పట్టుకుందన్నారు.

తిరుపతి పార్లమెంట్ ఎన్నికల్లో డా.గురుమూర్తికి అనూహ్య మెజారిటీ వస్తుందని.. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు.

**టీడీపీని బీజేపీలో విలీనం చేయడం ఖాయం**

మంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ, రాజకీయ విలువలు లేని వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు. దళితులను అవమానించిన చంద్రబాబుకు బుద్ధి చెప్పాలన్నారు. త్వరలో టీడీపీని బీజేపీలో విలీనం చేయడం ఖాయమని నారాయణ స్వామి అన్నారు.

**వారే ట్రెండ్ సెట్టర్స్..**

ప్రజాసమస్యలు తెలిసిన అభ్యర్థినే సీఎం జగన్ బరిలోకి దించారని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. డాక్టర్ గురుమూర్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్, ఎన్టీఆర్, వైఎస్ జగన్ ట్రెండ్ సెట్టర్స్ అని, ఈ ముగ్గురిని మించిన నేతలు ఎవరూ లేరన్నారు.

ఒక పార్టీలో పప్పు, మరో పార్టీలో కామెడి యాక్టర్

తరువాయి 2లో..

## షిర్డీ ఆలయం మూసివేత

మహారాష్ట్ర : కరోనా కోరలు చాస్తుండటంతో దేశం మరోసారి ఆంక్షల వలయంలోకి జారుకుంటోంది. తాజాగా ఆదివారం ఒక్కరోజే లక్షకు పైగా కొత్త కేసులు రావడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. దీంతో ఆయా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు అప్రమత్తమవుతున్నాయి. కఠిన ఆంక్షలను అమలు చేసే దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. జనం రద్దీ నియంత్రణపై దృష్టిపెట్టాయి. మహారాష్ట్రలో కొవిడ్ ఉగ్రరూపంతో రాత్రిపూట కర్ఫ్యూతో పాటు వీకెండ్ లాక్‌డౌన్ విధిస్తున్నట్టు అక్కడి ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

oo

మహారాష్ట్రలో కరోనా ఉద్ధృతి దృష్ట్యా షిర్డీలోని సాయిబాబా ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేయాలని శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ (ఎస్ఎస్ఎస్‌టీ) నిర్ణయించింది. ఈ రోజు రాత్రి 8గంటల నుంచి ఈ నెల 30 వరకు మూసి ఉంచనున్నట్టు ప్రకటించింది. సాయి బాబా ఆలయంతో పాటు ప్రసాదాలయ, భక్త నివాస్ కూడా మూసివేయనున్నారు. ఈ సమయంలో రోజువారీ పూజా కార్యక్రమాలు మాత్రం కొనసాగనున్నాయి.

## జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

### వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమన్నారు. దళితుల సంక్షేమానికి కృషి చేసిన గొప్ప నాయకుడు జగ్జీవన్‌రామ్ అన్నారు.

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని.. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పాలన చేస్తున్నారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలను పైకి తెచ్చే ప్రక్రియ ఒక యజ్ఞంలా సాగుతోందన్నారు. ఈ స్ఫూర్తి ఇలానే కొనసాగాలని.. పెద్దల ఆశయాలను నిజం చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

## కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్న జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్. జి. సృజన సోమవారం, కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్

తరువాయి 2లో..



# రెట్టించిన ఉత్సాహంతో ప్రజల్లోకి వైకాపా అభ్యర్దిలు

## - రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్న సిఇసిసభ్యులు పైలా

## - ప్రజలుమనిషిపైలాకు పరవాడ ప్రజలు బ్రహ్మరధం



పరవాడ: ఏపి లోని పరిషత్ ఎన్నికలకు నగారా మోగిన వేళ మండలంలోని వైకాపా శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పరిషత్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారు. వరుస ఓటములతో చతికిలపడి డీలా పడ్డ తెలుగుతమ్ముళ్లకు అధినేత చంద్రబాబు పరిషత్ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్టు చేసిన ప్రకటన మూలిగే నక్క మీద తాటికాయ పడినట్టు అయింది. ఇది ఇలా ఉంటే పరవాడ మండలంలో వైకాపా కీలకనేతగా చక్రం తిప్పుతున్న మాజు శాసనసభ్యులైన పైల అప్పలనాయుడు(నాయుడుబాబు) తనయుడు వైసిపి సెంట్రల్ కమిటీ సభ్యులు పైలా శ్రీనివాసరావు తన రాజకీయ వ్యూహాలకు పదును పెడుతూ తనదైన శైలిలో రాజకీయాలు నడుపుతూ మండలంలోని మెజారిటీ పంచాయతీలలో వైకాపా అభ్యర్థులు గెలుపొందడంలో కీలకంగా వ్యవహరించారు. ఈసారి జరగబోయే మండల పరిషత్ ఎన్నికలలో పరవాడ 1 సెగ్మెంట్ నుంచి యమ్ పి పి అభ్యర్థినిగా ఆయన సతీమణీ పైలా వెంకటపద్మ లక్ష్మి పరవాడ2 సెగ్మెంట్ నుంచి యమ్ పిటీసి అభ్యర్థిగా పైలా శ్రీనివాసరావు బరిలోకి దిగనున్నారు, ఎలాగైనా తనసతీమణిను ఎంపిపి పీఠం ఎక్కించాలనీ అనే సంకల్పముతో తనదైన శైలిలో వ్యూహరచిన చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ఇప్పటికే ప్రచారంలో దూసుకుతోతున్నారు.పరవాడ ప్రజలు పైలా కుటుంబానికి బ్రహ్మరధం పడుతున్నారు.మొదట నుంచి రాజకీయ ప్రాబల్యం ఉన్న పైలా కుటుంభం గతంలో రెండు పర్యాయాలు స్వల్ప తేడాతో యమ్ పీపి పీఠాన్ని చేజార్చుకున్నారు. ఈ సారి ఎలాగైనా పైలా కుటుంభాన్ని యమ్ పీపి పీఠం పై కూర్చోబెట్టాలనే కృతనిశ్చయంతో వైకాపా శ్రేణులు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకుల అంచనా అందుకు తగ్గట్టు గానే పైలా శ్రీనివాసరావు తన రాజకీయ వ్యూహాలకు పదును పెట్టే పనిలో నిమగ్నం అయినట్టు తెలుస్తుంది. ప్రజలుకు సేవ చేయడములో పైల కుటుంబము ఏప్పుడు ముందే ఉంటుంది..అందుకే సర్పంచ్ నుండి పైల అప్పలనాయుడు (నాయుడుబాబు) ఎదుగారు అనడములో ఎటువంటి సందేహములేదు... పరవాడలో వైసిపి ఎంపిపి అభ్యర్ది పైలవేంకటపద్మకు ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారు.తనకు ఒక్కసారి అవకాశము ఇవ్వాలి అని ఒటర్లును అభ్యర్దించారు.ప్యాన్ గుర్తుపై ఒటువేసి అత్యదిక మెజార్టితో గెలిపించాలనీ ఒటర్లును కోరారు.ఈ కార్యక్రమంలో పిఎమ్ సి చైర్మన్ పైల హరేష్ ,గెడ్డంరామారావు తథితర్లు పాల్గోన్నారు.



# ఆర్య వైశ్యుల ఖ్యాతి ని చాటిచెప్పాలి



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖపట్నం లో జరిగిన ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా 1600 వందల ఓట్లు మెజార్టీతో ఘనవిజయం సాధించిన ఏకైక ఆర్యవైశ్య ప్రముఖుడు కందుల నాగరాజు కు ఉభయ తెలుగు రాష్ట్రాల ఆర్యవైశ్యల నుంచి అభినందనలు వెల్లివెత్తుతున్నాయి. నాగరాజును సన్మానించడానికీ తెలంగాణ రాష్ట్రం నుంచి ఆర్య వైశ్య ప్రముఖుడు,సిద్దిపేట జిల్లా వైయస్సార్ జిల్లా అధ్యక్షుడు తడాఖా జగదీశ్వర్ గుప్తా ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు కారుమూరి మహేష్, గాజువాక వైయస్సార్ పార్టీ నాయకులు రఘునాథ్ గుప్తా,వడ్లపూడి ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ములుకూరి వెంకటరమణ, కోశాధికారి మధుసూదన శెట్టి, వైస్ ప్రెసిడెంట్ కారుమూరి రామకృష్ణ,వైస్ ప్రెసిడెంట్ రెంటాల ప్రసాద్, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు రెంటాల సుధాకర్ లు విచ్చేసి కందుల నాగరాజు దంపతులను పూలమాలలతో,శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఖ్యాతి ని చాటిచెప్పారని కొనియాడారు. స్వతంత్ర అభ్యర్థిగా ఘనవిజయం సాధించి ఆర్యవైశ్యుల సత్తా చూపించారని ప్రశంసించారు.

తనకు చేసిన సత్కారానికి నాగరాజు కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్యవైశ్యులందరూ ఏకతాటిపైకి వచ్చి రాజ్యాధికారం కోసం పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు.

# ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

## - అధికారులకు ఆర్డీవో యస్.మల్లిబాబు సూచన



పెద్దాపురం : డివిజన్లో లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని.. గ్రామ పంచాయతీ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు తరహాలోనూ ఈ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో విజయవంతంగా పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆర్ డి ఓ ఎస్ .మల్లిబాబు డివిజన్లోని ఎంపీడీవోలకు, తహసీల్దార్లు లకు సూచించారు. ఆదివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పెద్దాపురం డివిజన్ లోని తాసిల్దార్ లు, ఎంపీడీవోల తో ఎం పి టి సి, జెడ్ పి టి సి ఎన్నికల ఏర్పాట్లపై పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, భద్రతా అంశాలపై చర్చలో భాగంగా పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ పేపర్ల, ఎన్నికల సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ల , శాంతిభద్రతలు, కోవిడ్ ప్రోటోకాల్ వంటి అంశాలపై ఎస్ఈసీ సూచించిన సూచనల మేరకు ఎన్నికల అధికారులు పని చేయవలసి ఉంటుందని ఆర్డిఓ తెలిపారు. డివిజన్ లో యం డి వో లు, తాసిల్దార్లలు, సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను చూసుకోవాలని ఆర్డిఓ తెలిపారు పెద్దాపురం డివిజన్ సంబంధించి సామర్లకోటలోని టి.టి.డి.సి, వై. టి. సి,టి.సి లలో బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హల్లు, ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. 7వ తేదీ లోగా సంబంధిత మండల తాసిల్దార్ ఎంపీడీవోలు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హల్లు పరిశీలించుకోవాలి తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. శాఖలన్నీ సమన్వయంతో వ్యవహరిస్తూ ఏర్పాట్లు చేయాలని, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది జాబితాలను మరోసారి పరిశీలించి, అవసరం మేరకు మార్పులు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. పూర్తిస్థాయి కోవిడ్-19 జాగ్రత్తల మధ్య ఎన్నికల ప్రక్రియను కొనసాగించాల్సి ఉన్నందున అవసరమైన సామగ్రిని సిద్ధం చేసుకోవాలని ఆర్ డి ఓ తెలిపారు.

ఈ సమావేశంలో డివిజన్లోని తాసిల్దార్ లో ఎంపీడీవోలు, తాసిల్దార్ లు ఆర్డీవో కార్యాలయం డిప్యూటీ తహసీల్దార్లు భాను, రామ్ కుమార్, పెద్దాపురం సర్వేర్ తదితరులు పాల్గొన్నారు

### సామాజిక న్యాయానికి ప్రతి రూపం జగ్జీవన్ రామ్



శ్రీకాకుళం : దేశంలో సామాజిక న్యాయం నెలకొల్పడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. సోమవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అరసవల్లి కూడలి వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, సామాజిక న్యాయం నెలకొల్పడంలో కీలక పాత్ర వహించారని అన్నారు. దేశంలో ఆహార భద్రత ఏర్పడుటకు అతి ముఖ్యులు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ నివాస్ పేర్కొన్నారు. దేశంలో అనేక మంత్రిత్వ శాఖలు చేపట్టిన వ్యక్తి అని, ప్రతి మంత్రిత్వ శాఖను ఎంతో నైపుణ్యంతో చేపట్టి ప్రగతి పథంలో నడిపించారని ఆయన కొనియాడారు. ప్రతి అంశంలోనూ ఎంతో సృజనాత్మకత, అనుభవాల మేళవింపుతో పనిచేశారని అటువంటి వ్యక్తి జయంతిని జరుపుకోవడం ఎంతో ఆనందదాయకం అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. శ్రీరాములు నాయుడు, మున్సిపల్ కమిషనర్ శివ ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రత్నం, విశ్రాంత ఐఏఎస్ అధికారి రంకు అప్పారావు, వివిధ సంఘాల నాయకులు రానా శ్రీనివాస్, తిరుపతిరావు, బోస్ మన్మధరావు, కంట వేణు, డి గణేష్, టైక్వాండో శ్రీను, పీ.ఎం.జే.బాబు, పొన్నాడ రుషి, బోనెల అప్పారావు, బి చంద్ర పతి రావు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవనరామ్ సేవలు నిరూపమానం

## - జిల్లా ఎస్పీ నయీం అస్మి

కాకినాడ : దివంగత నేత బాబూ జగ్జీవనరామ్ దేశానికి చేసిన సేవలు నిరూపమానమని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అద్నాన్ నయీంఅస్మి అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు గల సెంట్రల్ హాలు నందు జిల్లా ఎస్పీ అస్మి బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా జిల్లా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్లో అణగారిన వర్గంలో జన్మించారని,జగ్జీవన్ రామ్ కేవలం రాజకీయ నాయకుడే కాకుండా స్వాతంత్ర్య సమరయోధుడు కూడానని పేర్కొన్నారు.భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రిపదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉప ప్రధానిగా కూడా వ్యవహరించారని అన్నారు. ఆయన తన జీవితంలో ఎక్కువ భాగం దేశంలోని దళితులు,అణగారిన వర్గాలను అభ్యున్నతిలోకి తీసుకు రావడం కోసం కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. సాంఘిక సంస్కర్తగా దేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని,కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలకు గుర్తుగా ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని ప్రోత్సహించాలన్న అతని ఆలోచనలను గుర్తుచేసేందుకు భారతదేశం ఆయన జన్మదినాన్ని "సమతా దివాస్" లేదా "సమాన దినం"గా జరుపుకుంటుందని తెలియ చేసినారు.

కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.కుమార్, ఎస్బీ డిఎస్పీ ఎమ్.అంబికా ప్రసాద్, సీసీఎస్ డీఎస్పీ ఎస్.రాంబాబు, ఏఆర్ డిఎస్పీ ఎస్ వి.అప్పారావు ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రజనీ కుమార్,ఆర్మ్డ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎస్కె..మెహబూబా,ఆర్ఐ. హోమ్ గార్డ్ విజి. శ్రీహరిరావు,పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.సత్యమూర్తి జిల్లా పోలీస్ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది అదేవిధంగా జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన అధికారులు మరియు సిబ్బంది అందరూ బాబూ జగజ్జీవన్ రామ్ చిత్రా పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

మొదటి పేజీ తరువాయి

## తిరుపతి ఉపఎన్నికలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం

బీజేపీ రెండో స్థానం కోసమే పోటీ పడుతున్నాయన్నారు.

గతంలో పవన్ భారీ డైలాగ్‌లు చెప్పారు.. ఇప్పుడు అవన్నీ మర్చిపోయారు.. తిరుపతిలో మోదీ ప్రత్యేక హోదా హామీ పవన్‌కు గుర్తులేదా? అని కన్నబాబు ప్రశ్నించారు. పాచిపోయిన లడ్డూలు అంటూ ఎద్దేవా చేసింది పవన్‌కు గుర్తులేదా అని విమర్శించారు. "పవన్ కల్యాణ్ ఒక్క మాటపై నిలబడే వ్యక్తి కాదు. బీజేపీని ప్రశ్నించాల్సింది పోయి.. మాపై ఎలా విమర్శలు చేస్తారు?. విభజన హామీల గురించి బీజేపీని పవన్ కల్యాణ్ ఎందుకు ప్రశ్నించరు?. ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై పవన్ ఎందుకు మాట్లాడటం లేదు?. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే వైఎస్ వివేకా హత్య జరిగింది. ఇంటెలిజెన్స్ చీఫ్‌కి, సీఎం రమేష్‌కి మధ్య ఫోన్ సంభాషణలు పవన్‌కు తెలియదా? చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే హత్య కేసులో ఆధారాలు తుడిచిపెట్టారు.

విజయవాడలో ఆలయాలను కూల్చిన పాపమే చంద్రబాబుకు శాపంగా మారిందన్నారు. అంతర్వేది ఘటనను సీబీఐకి అప్పగిస్తే కేంద్రం ఎందుకు స్పందించలేదంటూ కన్నబాబు నిలదీశారు. ఆలయాలపై పవన్ కల్యాణ్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని.. బీజేపీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో పవన్ కల్యాణ్ చెప్పాలన్నారు. గ్యాస్, పెట్రోల్ ధరలు ఎందుకు పెరుగుతున్నాయో పవన్ చెప్పాలన్నారు. తిరుపతిలో గెలిస్తే పెట్రోల్ ధరలు తగ్గిస్తామని లోకేష్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పవన్, లోకేష్‌ను చూసి ఇదో అజ్ఞానపు సంత అని జనం నవ్వుకుంటున్నారని మంత్రి కన్నబాబు ఎద్దేవా చేశారు.

### ఇంటి వద్దకే సంక్షేమాన్ని చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది

ఉన్నారంతేనంటూ రవీంద్రనాథ్‌రెడ్డి చలోక్తులు విసిరారు.

నవరత్నాలతో నవశకానికి నాంది

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలతో నవశకానికి నాంది పలికారని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమాన్ని అందిస్తున్న సీఎం జగన్ వెంటే జనం ఉన్నారన్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో విశేష స్పందన కనిపిస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. స్థానిక సంస్థలకు మించిన మెజారిటీ డా.గురుమూర్తికి రాబోతోందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.

# ఏపీలో కొత్తగా 1,326 కరోనా కేసులు

నుంచి పూర్తిగా కోలుకోగా.. ప్రస్తుతం 10,710 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1,52,39,114 నమూనాలను పరీక్షించినట్లు ప్రభుత్వం బులెటిన్‌లో పేర్కొంది.

# బాబు జగ్జీవన్‌కు సీఎం జగన్ నివాళి

తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

తిరుపతి: బైరాగిపట్టెడలోని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి డా.గురుమూర్తి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ఏపీ అమర జవాన్ల కుటుంబాలకు రూ.30లక్షలు ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం జగన్

సీఎం ప్రకటించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని ఈ సందర్భంగా జగన్ పేర్కొన్నారు.

బీజాపూర్- సుకుమా జిల్లాల సరిహద్దులో జరిగిన ఎదురుకాల్పుల్లో గుంటూరు జిల్లా గుడిపూడికి చెందిన శాఖమూరి మురళీకృష్ణ, విజయనగరం పట్టణంలోని గాజులరేగకు చెందిన రౌతు జగదీశ్ మృతిచెందారు.

**చంద్రబాబు సంతాపం**

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో రాష్ట్రానికి చెందిన ఇద్దరు జవాన్లు మృతిచెందడం బాధాకరమని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అమర జవాన్ల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలుగు నేల ఇద్దరు ముద్దు బిడ్డలను పోగొట్టుకోవడం దురదృష్టకరమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు.

## కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్న జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన

మాట్లాడుతూ ఎటువంటి అపోహలకు తావు లేకుండా 45 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించుకోవాలని ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా ఆమె పిలుపునిచ్చారు.

# తమ్ముడ్ని చంపిన అన్న



అచ్యుతాపురం: ఇద్దరు అన్నదమ్ములు మధ్య మనస్పర్ధల కారణంగా మడ్డు యర్రయ్య (23) అన్న చేతులో హతమైనట్లు యలమంచిలి సిఐ నారాయణ రావు తెలిపారు. అచ్యుతాపురం ఎస్ఐ జి.లక్ష్మణరావు తెలిపిన వివరాల ప్రకారం పూడిమడక శివారు జాలారిపేటకు చెందిన ఇరువురి అన్నదమ్ముల మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతూ మనస్పర్ధలు పెరిగాయి. ఈ తరుణంలో మృతుడు యర్రయ్య చేపల వేటకు వెల్లి 2వేల రూపాయలు తీసుకురాగా, ఆ నగదు తల్లి పోలమ్మ తన పెద్ద కుమారునికి సెల్‌ఫోన్ కొనుక్కోవడానికి ఇవ్వమనగా తమ్ముడికి ఆ డబ్బులు ఇవ్వడానికి ఇష్ఠంలేకపోవడంతో ఇరువురి మధ్య గొడవ జరిగింది. సోమవారం సుమారు ఉదయం 11గంటల నుండి కొట్టుకోగా సుమారు 12 గంటల సమయంలో ముద్దాయి రాజు మృతుడు యర్రయ్యకు మెడపై కత్తితో పొడవడంతో తీవ్ర రక్త స్రావం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారి సహాయంతో ఆసుపత్రికి తీసుకెలుతుండగా మార్గ మధ్యలో మృతిచెందాడని, ముద్దాయిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న వాసుపల్లి



అచ్యుతాపురం : ప్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఎంపిటీసీ అభ్యర్థి వాసుపల్లి పద్మావతి శ్రీనువాసరావు ఓటర్లను అభ్యర్దించారు సోమవారం పూడిమడక గ్రామంలో వాసుపల్లి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణి చేస్తూ ప్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ , వైసిపి నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి అప్పారావు , ఉప సర్పంచ్ గంగిరి లక్ష్మీ రవి , వైసిపి యువనాయకులు సూరాడ ధనరాజు , ఉమ్మిడి గంగయ్య , అర్జిల కాసుబాబు , కార్యకర్తలు పాల్గొన్నారు .

## గీతం వర్సిటీ అంబుడ్స్ పర్సన్‌గా ప్రొఫెసర్ హరినారాయణ



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు మరియు వివిధ రాష్ట్రాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి ప్రముఖ ఆర్థిక నిపుణుడు, ప్రొఫెసర్ డి.హరినారాయణను "అంబుడ్స్ పర్సన్"గా నియమించినట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలోని ప్రాంగణాలలో దాదాపు 25 వేల మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా దాదాపు లక్ష మంది విద్యార్థులు దూరవిద్యావిధానంలో యూజి, పిజి కోర్సులు చదువుతున్నారు. గీతం విద్యార్థులలో 400 మంది వివిధ దేశాల విద్యార్థులు పలు కోర్సులు అభ్యసిస్తున్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఇప్పటికే యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థి పిర్యాదుల పరిష్కార విభాగం పనిచేస్తోంది. ఈ విభాగం ద్వారా సంతృప్తికర పరిష్కారం లభించని పక్షంలో విద్యార్థులు తమ ఫిర్యాదులను విశ్వవిద్యాలయం అంబుడ్స్ పర్సన్ కు నివేదించవచ్చునని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

కాగా ప్రొఫెసర్ డి.హరినారాయణ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రో-వైస్ ఛాన్సలర్ గా సేవలు అందించడంతో పాటు పలు అంతర్జాతీయ, జాతీయ విద్యాసంస్థలలో కీలక పదవులలో పని చేశారు.

## శ్రీ కృష్ణదేవరాయ నగర్ ముఖ ద్వారం నిర్మాణానికి ఆర్ధిక సాయం



గాజువాక: పాత కర్నవానిపాలెం దరి శ్రీకృష్ణ దేవరాయ నగర్ లో గల కాలనీ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఆత్మీయ సమావేశంకి ముఖ్య అతిదిలుగా బీజేపి గాజువాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి. నరసింగరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరసపల్లి నూకరాజు లు హాజరయ్యారు. ఈ సమావేశంలో కోలనీకి ముఖ ద్వారం కట్టాలని కమిటీ పెద్దలు నిర్ణయించారు. అందుకు సుమారు 2.2 లక్షల ఖర్చు అవుందని అతిథుల దృష్టికి తీసుకొని రాగా తమ వంతు సహాయంగా 10 వేల రూపాయలు నగదు రూపంగా అందజేసి నిర్మాణం సమయంలో మరికొంత సామగ్రిని తమ తరపున ఇస్తామని చెప్పారని కోలనీ సెక్రటరీ సలాది.వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సిరసపల్లి సత్యనారాయణ కమిటీ సభ్యులు దిండి.రాంబాబు, జే.నాగేశ్వరరావు, జిలకర్ర. కొండలరావు,డి.వెంకటరమణ , నాయుడు, రమేష్, చలం,ఎ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి పరవాడ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాలి

- టీడీపీ ఎంపిటిసి-1 అభ్యర్థి పైలా రామచంద్రరావు



పరవాడ : ప్రస్తుతం జరుగతున్న ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎలక్షన్స్ లో మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ-1 అభ్యర్థిగా పైలా రామచంద్రరావు పోటీలో నిలబడి విస్తృతమైన ప్రచారంతో ముందుకు దూసుకుపోతున్నారు. గ్రామంలో మంచి సౌమ్యుడిగా, అందరూ వాడి గా ఉంటూ ప్రజల యొక్క సమస్యలను తన సమస్యగా భావించి గడిచిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అయ్యిన వృద్ధాప్య పెన్షన్లు, మరుగుదొడ్లు, ఇళ్ల స్థలాలు, కుట్టు మిషన్లు అందే విధంగా ఎంతగానో రామచంద్ర రావు కృషి చేశారు.అలాగే గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అయినటువంటి బండారు సత్యనారాయణ మూర్తి ద్వారా గడిచిన టిడిపి ప్రభుత్వం నుంచి నిధులు రావడానికి ఎంతగానో శ్రమించారు. గడిచిన 2014 లో జరిగిన ఎంపీటీసీ ఎలక్షన్స్ లో పరవాడ-2 కింద ఎంపీటీసీగా నిలబడి స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం జరిగింది అనీ ఇప్పుడు జరుగుతున్న ఎలక్షన్స్ లో తనకు పార్టీలకు అతీతంగా మద్దతు తెలపి ఒక అవకాశం కల్పించాలని ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజల తరుపున నిలబడి అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు అదే విధంగా కృషి చేస్తానని గ్రామ ప్రజలను, యువకులను పరవాడ టిడిపి ఎంపిటిసి-1 అభ్యర్థి పైల రామచంద్ర రావు కోరారు.తనకు సైకిల్ గుర్తుపై ఒటువేసి అత్యదీక మెజార్టితో గెలిపించాలనీ ఈ సందర్భంగా ఒటర్లును అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో పైలసన్యాశినాయుడు, పైలచినఅక్కునాయుడు, పైలబుజ్జి, గొరుపూటి వెంకటరావు తథితర్లు పాల్గోన్నారు.

## విద్యార్థిని వేధిస్తున్న యువకుడి రిమాండ్ ..

కంచరపాలెం : విద్యార్థిని వేధిస్తున్న యువకుడి కి కంచరపాలెం పోలీసు లు రిమాండ్ కు తరలించారు . గవర కంచరపాలెం వద్ద నివాసముంటున్న విద్యార్థిని స్థానికంగా డిగ్రీ చదువుతున్నా విద్యార్థిని పంజాబ్ హెూటల్ కూడలి వద్ద ఉంటున్న యువకుడు బంగారు రాజు ( 20 ) గత కొంత కాలంగా ప్రేమిస్తున్నానని వెంట పడటంతో విద్యార్థిని కుటుంభ సభ్యులకు తెలిపింది.దింతో విద్యార్థిని తల్లి దండ్రులు కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసారు . పిర్యాదు స్వీకరించిన కంచరపాలెం పోలీసు లు సోమవారం దర్యాప్తు చేపట్టి బంగారు రాజు ను అధుపులోకి తీసుకుని రిమాండ్ కు తరిలించారు . కంచరపాలెం సి.ఐ కృష్ణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు .

## ఎంపీటీసీ ఎన్నికలలో ప్రసారంలో ముందున్న బైలపూడి దేముడు బాబు



సబ్బవరం: మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలు ఉండగా సబ్బవరం మేజర్ పంచాయతీ లో 4 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి 2వ ఎంపీటీసీ అభ్యర్థిగా వైసీపీ తరపున బైలపూడి దేముడుబాబు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారు ఈ ఎంపీటీసీ ఎన్నికలలో 2200 మంది ఓటర్లు ఉన్నారు ఆదిరెడ్డి పాలెం,చిన గొల్లలపాలెం,సాయినగర్,సంతబయలు, శ్రీ దుర్గా గణేష్ నగర్ లలో ఓటర్లు ఉన్నారు.

ఈ అన్ని ప్రాంతాల్లో వైసీపీ తరపున పోటీచేస్తున్న బైలపూడి బాబు మండుటెండల్లో తమ ప్రచారాన్ని తమ అభిమానులతో నిర్వహిస్తున్నారు పెందుర్తి MLA అదీప్ రాజ్ ఆశీస్సులతో తమ ప్రచారాన్ని సోమవారం ముమ్మరం చేశారు ఫ్యాను గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని ఉధృతం చేశారు ఈ సందర్భంగా బైలపూడి దేముడు బాబు మాట్లాడుతూ గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానని గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను తీరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బైలపూడి సత్యం,గొంప రమణ,కొటాన ఆనంద్,కొటాన అప్ప శ్రీ రామ్, తాత బాబు,బయులపూడి రమణ,కొటాన రాంబాబు,వైసీపీ మహిళా నాయకురాలు బంతికోల్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం : 33 కేవి వెల్లంకి రూరల్ ఫీడర్ లో మరమత్తులు నిమిత్తం ఈరోజు అనగా మంగళవారం ఉదయం తొమ్మిది నుండి మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు డిప్యూటీ ఎ.ఇ. పి. శ్రీనివాసరావు తెలిపారు. పెద్ద బజార్, ఎగువ పేట, బోయివీది, గొల్లవీది,

నేరళ్ల వలస కాలనీ,పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

# పరిపాలనాదక్షుడు జగ్జీవన్‌రామ్

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : పరిపాలనా దక్షునిగా బాబు జగ్జీవన్‌రామ్ దేశంలోని విభిన్న కేంద్ర మంత్రి పదవులను సమర్ధవంతంగా నిర్వహించారని ఏయూ వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఏయూలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తాను చేపట్టిన ప్రతీ పదవిలో జగ్జీవన్‌రామ్ తన సమర్ధతను చూపుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. ఆయన దక్షత, దార్శినికత దేశానికం ఎంతో ఖ్యాతిని తెచ్చాయన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, కె.శ్రీనివాస రావు, ఎస్.సుమిత్ర, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, క్రిష్ణమంజరి పవార్ ,

హెచ్‌ఆర్‌డిసి సంచాలకులు డాక్టర్ ఎన్.ఏ.డి పాల్, డీన్‌లు కిషోర్ బాబు, టి.వెంకట క్రిష్ణ, పి.అర్జున్, ఎస్.హరనాథ్, కె. విశ్వేస్వరరావు, కె.వెంకట రావు తదితరులు పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని నివాళి అర్పించారు.

## జీవీఎంసీ 47వార్డులో డా,బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కంచరపాలెం: విశాఖ ఉత్తర నియోజకవర్గం జీవీఎంసీ 47వ వార్డు టిడిపి అధ్యక్షులు మోర్త రాజారావు ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, డా" బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కార్యక్రమాన్ని మాధవధార ఉద్యానవనంలో ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ నిమిడితల్లి అప్పారావు, రాష్ట్ర కమిటీ కార్యదర్శి సభ్యులు గొర్లె అప్పారావు ముఖ్య అతిధులుగా పాల్గొని డా" బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 54వ వార్డు యువ నాయకుడు, వార్డ్ అధ్యక్షుడు కార్తీక్ కుట్టా, 47వ వార్డు ప్రధాన కార్యదర్శి సిరసపల్లి సత్యనారాయణ రాజు, సహాయ కార్యదర్శి పిల్లిబాబి, గోటివాడ సింహాచలం, ఎ యస్ మణి,తెలుగుయువత అధ్యక్షులు చంటి, తెలుగు మహిళ యాదగిరి విజయ, గుమ్మడి కుమారి, వివిధ సంఘాల నాయకులు, సభ్యులు, నాయకులు,కార్యకర్తలు

,తదితరులు పాల్గొన్నారు , భుత్ కన్వీనర్లు తమడ వెంకటేష్ , పెద్దడ కాంతారావు , గుమ్మడి కుమారస్వామి , కొరీబిల్లి రాజేశవరరావు , అను సుజాత , యాదగిరి విజయ , గంగ్గపిల్లి దాస్ , తిక్కడ చిన్న , సీనియర్ నాయకులు గొట్టివడ సింహాచలం , వార్డు కమిటీ ఎస్ మని , p సన్యాసిరావు , p బాబీ , v శ్రీను , D రాజు , G సత్యం , GK అంజర్కర్. యూత్ అధ్యక్షులు చంటి , సీనియర్ నాయకులు గొట్టివాడ సింహాచలం , ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.




# అందమైన సుందరనగరంగా విశాఖ

## - ప్రత్యేక అభివృద్ధికి ప్రణాళిక - అందరి సహకారంతో ముందుకు సాగుతాం

## - వి.జె.ఎఫ్.ఆధ్వర్యంలో మేయర్, డిప్యూటీ మేయర్లకు ఆత్మీయ సత్కారం




విశాఖపట్నం : విశాఖను అందమైన సుందరనగరంగా తీర్చిదిద్దేందుకు పూర్తిస్థాయిలో కృషిచేయనున్నట్లు జి.వి.యం.సి. గోలగాని హరి వెంకట కుమారి తెలిపారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ కార్యవర్గం సోమవారం ఇక్కడ డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్‌క్లబ్‌లో మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌లను ఘనంగా సత్కరించారు. ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ విశాఖ అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు తగిన ప్రణాళికలు రూపకల్పన చేసి అందుకు తగ్గట్టుగా పనులు చేపడమతామన్నారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే దిశగా కృషిచేస్తామన్నారు. అందరి సహకారంతో విశాఖను అగ్రగామి నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా మిత్రులు, నగర ప్రజలు ఇలా అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారనికే అత్యంత ప్రాధాన్యతనివ్వటం జరుగుతుందన్నారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ 2012 నుంచి 2021 వరకు అధికారుల పాలన సాగిందన్నారు. ఇకమీదట ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహనరెడ్డి, పార్టీ అగ్రనేత వి. విజయసాయిరెడ్డి, యితర ముఖ్యనేతల ఆదేశాల మేరకు నగరాన్ని అభివృద్ధిపథంలో కొనసాగిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ నగరావృద్ధికి తగిన సహకారం అందించాలని కోరారు. మేయర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు అంతా కలిసి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామన్నారు. వి.జె.ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్లు ప్రజలకు మెరుగైన పాలన అందించాలని కోరారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో మీడియా పాత్ర ప్రసంశనీయమన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ సాంప్రదాయం ప్రకారం మేయర్, డిప్యూటీ మేయర్లను ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో సభ్యులకు మరిన్న సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వీరు వివరించారు. వి.జె.ఎఫ్. ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో జాయింటు సెక్రటరీ దాడి రవికుమార్, ఎ.పి. పవర్ డిప్లమా ఇంజనీర్స్ అధ్యక్షులు మహేశ్వరరెడ్డి, ప్రజా పిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి.కె. రామేశ్వరి, వి.జె.ఎఫ్. ఉపాధ్యక్షులు టి. నానాజీ, కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, దొండా గిరిబాబు, సనపల మాధవరావు, వరలక్ష్మి, శేఖరమంత్రి, గయాజ్ తదితరులు పాల్గోన్నారు. మేయరు దంపతులను, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌ను పలువురు ఘనంగా సత్కరించారు.



# విజయభాను సంపాదకీయం

## సంస్కృతానికి అగ్రాసనం

కాకతీయ రాజుల్లో గణపతిదేవుడి తర్వాత కుతుబ్‌షాహీ కాలంలో కొంత కాలం మాత్రమే ఆంధ్ర ప్రాంతాలు ఏకఛత్రాధిపత్యం కింద ఉన్నాయి. ఆంధ్రభాషను మాట్లాడే ప్రజలందరినీ ఏకఛత్రం కిందకు తెచ్చిన మొదటి వారు కాకతీయులే. ఈ కాలంలోనే ఓరుగల్లుకు ఆంధ్రనగరి అని పేరు వచ్చింది.

కాకతీయులు ఆంధ్రప్రాంతాలను పాలిస్తూ ఆంధ్రాభిమానం కలిగి ఉన్నవారు సంస్కృత భాషను అభిమానించి, సంస్కృత భాషలో శాసనాలను వేయించారు. అప్పటికి ఉత్తరభారతం తురుష్కుల చేత ఆక్రమించబడింది. సంస్కృత సాహిత్యాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పుడు సంస్కృత భాష దక్షిణ దేశానికి వలస వచ్చింది. ఎందరో సంస్కృత కవి పండితులు దక్షిణ దేశ రాజులను ఆశ్రయించారు. అట్లా ఆదరించిన ప్రభువుల్లో కాకతీయులు అగ్రభాగాన కలరు. అగస్త్యుడు అనే గొప్ప సంస్కృత పండితుడు ఓరుగల్లు అనే నగరం బయట పెద్ద ఆశ్రమాన్ని నిర్మించుకున్నాడు. అతని వద్ద ఎంతో మంది సంస్కృత విద్యార్థులు విద్యలను అభ్యసించేవారు.

అగస్త్యుడు స్వయంగా 74 సంస్కృత గ్రంథాలు రచించాడు. అతని కొడుకు నరసింహరుషి 'సిద్దోద్వాహము' అనే సంస్కృత లఘు కావ్యాన్ని ఓరుగల్లు గుట్టపై, శిలలపై లిఖింపచేశాడు. 1968లో ఇది పుస్తకంగా వచ్చింది. అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు గొప్ప పండితుడు. విద్యానాథుడు అనే మరో పండితుడు 'ప్రతాపరుద్ర యశోభూషణ' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో ఉదాహరణలుగా ప్రతాపరుద్రుని శౌర్యపరాక్రమాలను వర్ణించే పద్యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు. రెండో ప్రతాపరుద్రుడు కూడా కవి. అతడు రుద్రదేవుడు అనే పేరుతో 'యయాతి చరిత్ర' అనే సంస్కృత నాటకాన్ని రచించాడు. ఇది ప్రసిద్ధ నాటకం. తెలుగులో భాస్కర కవి రచించిన రామాయణంలో కొన్ని భాగాలు రుద్రదేవుడు రచించాడు. ప్రతాపరుద్రుడే రుద్రదేవుడనే పేరుతో రచించాడని అంటారు. ఓరుగల్లుకు చెందిన గంగాదేవి బుక్కరాయల కుమారుడు కంపరాయలను వివాహం చేసుకొని అతడు మధురానగరాన్ని జయించిన ఇతివృత్తాన్ని తీసుకొని 'మధురా విజయం' అనే కావ్యాన్ని రచించింది. ఆమె అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు తనకు విద్యాగురువని పేర్కొన్నది. సంస్కృతంలో మహాకావ్యాన్ని రచించిన మొట్టమొదటి కవయిత్రి గంగాదేవి. ఈ కావ్యం క్రీ.శ. 1371-74 మధ్య (మధురా) విజయం రాయబడింది. ఆ తర్వాత రఘునాథ రాయల ఆస్థానంలో కవయిత్రులు సంస్కృత కావ్యాలు రాశారు.

మొత్తం సంస్కృత సాహిత్యంలోనే కావ్యరచన చేసిన మొట్టమొదటి కవయిత్రి ఓరుగల్లు వాసియైన గంగాదేవియే. గణపతిదేవుడి దగ్గర గురువుగా ఉన్న శివదేవయ్య 'పురుషార్థసారము', 'నీతిసారము', 'శివదేవధీమణి' అనే సంస్కృత గ్రంథాలను రచించాడు. తిక్కన సోమయాజి గణపతిదేవుడి ఆస్థానానికి వచ్చినప్పుడు శివదేవయ్యను చూసి.. 'ఈతడీశ్వరుడు గాని మనుజమాత్రుడు గాదు' అని ప్రస్తుతించాడు.

ఈ విధంగా ఎంతో సంస్కృత సాహిత్యం కాకతీయుల కాలంలో సృష్టించబడింది. స్వయంగా రాజులే సంస్కృత గ్రంథాలు రచించారు. ఈ విధంగా తెలంగాణ నేల మీద కవయిత్రి రచించిన మహాకావ్యం రావడము, అనేకమంది సంస్కృత పండితులు కావ్యాలు, శాస్త్రగ్రంథాలు రచించటం తెలంగాణ గడ్డకే గర్వకారణం.

మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు.

## ఇళ్లలోకి చొరబడి బంగారం వెండి ల్యాప్ టాప్ లను తస్కరించిన దొంగల గుట్టు రట్టు



విశాఖపట్నం : ఇంట్లోకి చొరబడి బంగారం వెండి చోరీకి పాల్పడిన వ్యక్తితో, పాటు లాప్ టాప్ లను తస్కరించిన మరో వ్యక్తిని క్రైం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం పోలీస్ కమిషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో వీటికి సంబంధించిన వివరాలను క్రైమ్ డిసిపి వి సురేష్ బాబు వెల్లడించారు.

ఈనెల ఒకటో తేదీన ఎంవిపి కాలనీ, గొల్ల వీధిలో నివాసం ఉంటున్న జాన రమణమ్మ స్థానిక క్రైం పోలీసులను ఆశ్రయించి గత నెల 29న తమ ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి 8 తులాల బంగారం 20 తులాల వెండి వస్తువుల చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన క్రైం పోలీసులు చోరీకి పాల్పడింది ఎండాడకు చెందిన ఉప్పులూరు తేజ్ కుమార్ గా గుర్తించి అతనిని అదుపులోకి తీసుకొని ఏడున్నర తులాల బంగారం, 20 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

అలాగే నక్కవానిపాలెం శివాలయం వీధిలో ఎం గాంధీ, తన ఇద్దరు స్నేహితులతో అద్దె గదిలో ఉంటున్నాడు.

గుర్తు తెలియని వ్యక్తి ఈ ఏడాది ఫిబ్రవరి 24న గదిలోకి చొరబడి ల్యాప్ టాప్ ను చోరీ చేసినట్టు స్థానిక క్రైమ్ పోలీసులకు గాంధీ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రంగంలోకి దిగిన క్రైం పోలీసులు లాప్ టాప్ ను చోరీ చేసిన ఎండాడకు చెందిన సిహెచ్ మణికంఠను అదుపులోకి తీసుకొని గాంధీ లాప్ టాప్ తో పాటు, మరో తొమ్మిది లాప్ టాప్ లను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో చురుగ్గా పనిచేసిన క్రైమ్ సిఐ కె రామారావు, క్రైమ్ ఎస్ఐ డి విశ్వనాధ్, అదనపు ఎస్సై కిషోర్ బాబు, క్రైమ్ సిబ్బందిని ఈ సందర్భంగా డిసిపి అభినందించారు.

## సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ గండిబోయిన, చైర్మన్ పితాని



అచ్యుతాపురం : చోడమాంబిక ఆలయకమిటి చైర్మన్ పితాని చిరంజీవి , సభ్యులు , చోడపల్లి సర్పంచ్ గండిబోయిన భాను వెంకట్ సోమవారం యలమంచిలి సీఐ నారాయణరావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వడిశల మురళి , కాకి నూకరాజు , వడిశల నాగేశ్వరరావు , ఇల్లా లోకనాధం వార్డు మెంబరు గెంజి అప్పలరాజు , లావేటి లీలామోహన్ , చొప్ప గురునాధం, ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు ఉన్నారు .

## అనంతగిరి, అరకు మండలాలలో పర్యటించిన ఐటిడిఎ ప్రాజెక్టుఅధికారి డాక్టర్ వెంకటేశ్వర్ సలిజాముల



అనంతగిరి : ఈనెల 8న జరగబోవు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు పగడ్బందీగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ సలిజాముల ఎన్నికల సిబ్బందికి ఆదేశించారు. సోమవారం ప్రాజెక్టు అధికారి అనంతగిరి , అరకు మండలాల్లో పర్యటించారు. ముందుగా అనంతగిరి మండలం కొత్తవలస ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. పాఠశాలలో అన్ని తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే పోలింగ్ సిబ్బందికి భోజన సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండలాల నుంచి తీసుకుని వెళ్లాల్సిన ఎన్నికల సామగ్రి తో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి అరుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూము వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని ఎన్నికల ప్రత్యేక అధికారిని ఆదేశించారు. మారుమూల గిరిజన గ్రామాలలో ఉంటున్న ఓటర్లకు వాహన సదుపాయం కల్పించి ఓట్లు వేసేటట్టు గా చూడాలని తెలిపారు .ఎన్నికల సామాగ్రి తీసుకొని వెళ్ళుటకు వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో మండలాల ప్రత్యేక ఎన్నికల అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కవి సమయం

### 'అభ్యుదయ కిరణం - గురువు'

మనిషిని ఆదివాసి నుండి
అనంత లోకాలపై ఆధిపత్యానికి
సోపానాలు వేస్తూ
మానవ మేథోసంపత్తును
ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న
ఒక వెలుగు కిరణం... గురువు
'విద్య ఒక తపస్సు
జీవితానికి అది... ఓ ఉషస్సు'
అన్న సూక్తిని నిజం చేస్తూ
అనుక్షణం శోధిస్తూ...
అనునిత్యం బోధిస్తూ...
విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి
శిష్యోన్నతే గురుదక్షిణగా భావించి
దిశ నిర్దేశనంలో దిక్సూచియైన
దైవ స్వరూపుడు
మా గురువర్యులు

...కవితా రచన
ఆర్.శంకర్

## పంచాంగం

మాసం : పంచమి మ 1.38 అనురాధ ఉ. 10.26
అనురాధ ఉ. 10.26 వ.సా. 3.40 5.09

శుక్రవారం 02-04-2021

**మేషం :** ఆంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభా సమావేశాలలో పాల్గొంటారు. బంధుమిత్రలతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగుతుంది.

**మిథునం :**మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి.

**కర్కాటకం :** కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కానవస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

**సింహం :** ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగుతుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**కన్య :** నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్య క్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయవాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల :** కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

**వృశ్చికం :** స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.

**ధనుస్సు :** చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.

**మకరం :**పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం :** ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.

**మీనం :** మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

## రెడ్డీశ్రీనువర్గం వైసిపిలోచేరిక

### - కండువా కప్పిపార్టిలోకి అహ్వానించిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్



పరవాడ : మండలకేంద్ర మైన పరవాడలో గల రెడ్డిశ్రీను వాసురావు వారు అనుచరులుతో సోమవారము వైసిపి తీర్దం పుచ్చుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అదీప్ రాజ్ వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు కండువా కప్పి పార్టిలోకి అహ్వానించారు. అనంతరము రెడ్డీ శ్రీనువాసురావు మాట్లడుతూ తెలుగుదేశము పార్టికి కష్టంచి పనిచేసినా సరైనా గుర్తింపులేదుఅని వాపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలుకు అకర్షితులై వైసిపిలోకి చేరాముఅన్నారు. ఈకార్యక్రమంలో పరవాడ ఎమ్ పిపి అభ్యర్డీ పైలపద్మశ్రీనువాస్ ,పరవాడ జడ్పిటిసి అభ్యర్ది పియస్ రాజు,పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు, వైస్ సర్పంచ్ బండారు రామారావు, పిఎమ్ సి చైర్మన్ పైలహరేష్ ,పోతల అప్పలనాయుడు, రాజాన సత్యం, పైలటివిఅప్పారావు మరియు అదికసంఖ్యలో నాయకులు కార్యకర్తలు తథితర్లు పాల్గోన్నారు.

## ఆక్రమణలు తొలగింపు



భీమునిపట్నం : స్థానిక నేరల్లవలసలో సర్వే నెంబర్ 1, 39 లలో ఉన్న గవర్నమెంట్ భూమిలో నిర్మించుకున్న రేకుల షెడ్డు మరియు గెడ్డ లో నిర్మించిన ఇంటి లను తహశీల్దార్ వెంకట ఈశ్వర రావు ఆద్వర్యం లో సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సౌజన్య ,వి.అర్.ఓ లు మంత్రి ప్రగడ వీర్రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## రెండవ వార్డులో వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ పర్యటన



భీమునిపట్నం: జి.వి.ఎం.సి రెండవ వార్డు కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మీ నమ్మివానిపేట, కోలనీ, కోరాడపేట, విడదాసరిపేట, గొల్లపేట ప్రాంతాల్లో పర్యటించారు. ఆప్రాంతంలో ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకొని అధికారుల దృష్టి కి తీసుకు వెళ్లి సత్వరమే పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. బోరపేట,డెక్కతిపాలెం గ్రామాలలోని ఉన్న కుంచాలమ్మ తల్లి ఆలయపునరుద్ధరణ చేయనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బర్ల సూర్యనారాయణ, ,నమ్మిశ్రీరామ్ ,ముగడ సురేశ్,ఊళ్ళ దుర్గారావు, నమ్మిసూరప్పడు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవీఎంసీ లో 16 మందికి వివిధ హెూదాల్లో ఉత్తర ప్రతినిధులను కేటాయించడం పై హర్షం వ్యక్తం చేసిన కే కే రాజు






సీతమ్మధార : జీవీఎంసీ లో డిప్యూటీ మేయర్, ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తో పాటు 16 మందికి వివిధ హెూదాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం కు చెందిన వారు నియమించటం పై విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే కే రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ఆకర్షితులైన ప్రజలు గడిచిన ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాల్లో గెలిపించటంతో మేయర్ పదవి వైయస్సార్ కాంగ్రెస్ కైవసం చేసుకోవడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా ఉత్తర నియోజకవర్గం నుండి 17 మంది 15 స్థానాల్లో గెలవటంతో నేడు డిప్యూటీ మేయర్ గా 46 వ వార్డు కు చెందిన సతీష్ కు, ఫ్లోర్ లీడర్ గా 44 వార్డు కు చెందిన బాణాల శ్రీనివాస్ కు , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా 45 వ వార్డు కు చెందిన కంపాహనొక్ తో పాటు 16 మందికి వివిధ హెూదాల్లో స్థానం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరియు ఉత్తరాంధ్ర పరిశీలకులు ,రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నగర అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేయాలని పదవులు స్వీకరించిన కార్పొరేటర్లకు ఈ సందర్భంగా కే కే రాజు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చెందిన కార్పొరేటర్లు మరియు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# పూరీలు వేస్తాను.. ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

**- జడ్పీటిసీ అభ్యర్థి లాలం రాంబాబు**



అచ్యుతాపురం : ఎన్నికల ప్రచారంలో అచ్యుతాపురం జడ్పీటిసీ అభ్యర్థి లాలం రాంబాబు ఓటర్లను వినూత్నంగా ఆకట్టుకుంటున్నారు . సోమవారం లాలం మండలంలో ఎంపిటీసీ అభ్యర్థులతో కలిసి నునపర్తి , మడుతూరు , చోడపల్లి , జంగలూరు తదితర గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించి ప్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు . ఈ సందర్భంగా లాలం రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు ) సహకారంతో , జెడ్పి ద్వారా వచ్చే నిధులతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటిపతిరాజు (లోటస్ రాజు), మార్కట్ కమిటి వైస్ చైర్మన్ నర్మాల కుమార్ , కోనా బుజ్జి , ఎంపిటీసీ అభ్యర్థులు శనివాడ జువ్వాలనాయుడు , లాలం శ్రీను , వైసిపి నాయకులు తోట వెంకటేష్ , కొమ్మొజు ఈశ్వరరావు తదితరులు ఉన్నారు .


# బాబు జగజ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



కాకినాడ : నవ భారత నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన బాబు జగ్జీవన్‌రామ్ 113వ జయంతి వేడుకలు సోమవారం కాకినాడలోని కలెక్టరేట్‌లో ఘనంగా జరిగాయి. వివేకానంద సమావేశ మందిరంలో కలెక్టర్ మురళీధర్‌రెడ్డి బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమం లోనూ,ఆపై దేశ అభివృద్ధిలోనూ జగ్జీవన్‌రామ్ అందించిన స్ఫూర్తివంతమైన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

కేంద్ర మంత్రిగా,ఉప ప్రధానిగా ప్రజల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ (సంక్షేమం) సీహెచ్.సత్తిబాబు,జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ,ఎస్ఎస్ఏ పీవో బి.విజయ భాస్కర్,మెప్మా పీడీ కె.శ్రీ రమణి, జేడీ (ఏ) వి.టి.రామారావు,సాంఘిక సంక్షేమశాఖ జేడీ జె.రంగలక్ష్మీదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీతబీసె్ట్రాజ్ సీఈఓ ఎం.భానుప్రకాష్, ఎస్సీ ఎస్టీ,విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నక్కా చిట్టిబాబు, కొమ్ము చినబాబు,బీ డీఎస్‌డబ్ల్యూవో కేవీవీ సత్యనారాయణ,ఏఎస్‌డబ్ల్యూవో ఎన్.సందీప్, ఎస్‌డబ్ల్యూ సూపరింటెండెంట్ ఐ.శ్రీనివాస్ బాబు తదితరులు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# జడ్పీటీసీ ఎన్నికలలో గెలుపిస్తే మండలాన్ని అభివృద్ధిపరిస్తాను గండి సన్నిబాబు



సబ్బవరం:రానున్న జడ్పీటీసీ ఎన్నుకలలో గెలిపిస్తే మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని కాంగ్రె సు తరపున పోటీ చేస్తున్న గండి సన్నిబాబు పేర్కొన్నారు. మండలంలో అమృతపురం గ్రామంలో సోమవారం గండి సన్నిబాబు విలేకర్లతో మాట్లాడుతూ జడ్పీటీసీ ఎన్నికలలో నన్ను గెలిపిస్తే మండలాన్ని అభివృద్ధి నడిపిస్తానని పేర్కొన్నారు 1973 నుండి కాంగ్రెస్ లో క్రియాశీలక రాజకీయాల్లో పనిచేస్తున్నాను అని అన్నారు కాంగ్రెస్ ఒడినాగెలిచినా ఎన్నడూ కాంగ్రెస్ విడతెరని ఆయన అన్నారు పార్టీ అభివృద్ధి కే పాటు పడుతున్నాను ఎనటికయినా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు కాంగ్రెస్ తరపున జడ్పీటీసీగా పోటీ చేస్తూ మండలంలో అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు ఓటు వెయ్యమని ఓటర్లను కోరుతున్నానని అన్నారు హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో గండి రమణ,హేమసాయి,

చీపురుపల్లి రాంబాబు,గండి సింహాచలం నాయుడు,గండి సత్యనారాయణ,గండి వరలక్ష్మి, గండి సునీత, వనం విజయలక్ష్మి, చీపురుపల్లి అచ్చియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గజపతినగరంలో వైసిపి ఎంపీటీసీ అభ్యర్థి బుద్ధ గంగరాజు ముమ్మరంగా ప్రచారం



చోడవరం: - మండలంలోని గజపతి నగరం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుద్ధ గంగరాజు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు, వైసీపీ మద్దతు దారులతో కలిసి వీధుల్లో ప్రచారం చేస్తూ ఓటును అభ్యర్థిస్తున్నారు. స్థానికుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుండటంతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

# చోడవరంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు



చోడవరం: - పట్టణంలోని అంబేద్కర్ భవన్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 114వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రిటైర్డ్ అధ్యాపకులు దేవుడు మాస్టర్ చేతులమీదుగా జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ ప్రజ్ఞాశాలిగా, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ట్రస్ట్ భవన్ కార్యదర్శి వరప్రసాద్, కే వెంకటరావు, మొర్త శ్రీనివాసరావు , కే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు జడ్పీటీసీ స్థానాన్ని 10 వేల మెజార్టీతో కైవసం చేసుకుంటాం

**- బహిష్కరణ అంటూనే ప్రచారం చేయిస్తున్న చంద్రబాబు**

**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**

**- గుడ్లవల్లేరు మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం**



గుడివాడ : గుడ్లవల్లేరు జడ్పీటీసీ స్థానాన్ని 10 వేల మెజార్టీతో కైవసం చేసుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు . సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడ్లవల్లేరు మండలం కవుతరం గ్రామంలో మంత్రి కొడాలి నాని విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు . జడ్పీటీసీ అభ్యర్థిని ఉప్పాల హారిక , కవుతరం రెండు సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థినులు ఈడే లక్ష్మి , ఎస్ దుర్గాభవాని , దోకిపర్రులోని రెండు సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థులు కొడాలి సురేష్ , మేరుగు నాగేంద్రరావులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు . అనంతరం జరిగిన సభలో మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడ్లవల్లేరు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థినిగా ఉప్పాల హారికను నిలబెట్టామని చెప్పారు . గత ఏడాది కాలంగా ఇక్కడి ప్రజలకు మరింత చేరువయ్యారన్నారు . కరోనా విపత్కర పరిస్థితుల్లో అనేక సేవాకార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు . తమ అభ్యర్థి ఉప్పాల హారిక ప్రజా సేవ చేస్తుందనే నమ్మకం ప్రజలకు కల్గిందన్నారు . జడ్పీ , ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో మండలంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నామన్నారు . అన్నివర్గాల ప్రజల నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనూహ్య స్పందన వస్తోందన్నారు . టీడీపీ అధినేత చంద్రబాబు తాజాగా కొత్త నాటకానికి తెర తీశారని చెప్పారు . జడ్పీ , ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరించినట్టు ఒకవైపు చెబుతూనే మరోవైపు జడ్పీటీసీ , ఎంపీటీసీ అభ్యర్థులతో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేయిస్తున్నారన్నారు . ప్రజలంతా దీన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు . ఈ ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటమి తప్పదని స్పష్టంగా తెలుసన్నారు . ఎన్నికలను బహిష్కరిస్తే కుంటి , గుడ్డి సాకులను ఎత్తి చూపుతూ బహిష్కరించడం వల్లే ఓటమి ఎదురైందని చెప్పుకోవచ్చన్న ధోరణిలో చంద్రబాబు ఉన్నారన్నారు . చంద్రబాబు , ఆయన పార్టనర్ పవన్ కళ్యాణ్ వచ్చినా విజయం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని చెప్పారు . సీఎం జగన్మోహనరెడ్డి చేస్తున్న సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు పెద్దఎత్తున లబ్ధి పొందుతున్నారన్నారు . దీనివల్ల నూటికి 70 శాతం ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారన్నారు . గతంలో ఎన్నడూ లేని విధంగా గుడ్లవల్లేరు మండలంలో జడ్పీటీసీ , ఎంపీటీసీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీలతో విజయం సాధిస్తారని మంత్రి కొడాలి నాని చెప్పారు .

ఇదిలా ఉండగా మంత్రి కొడాలి నాని దృష్టికి కవుతరం గ్రామస్థులు పలు సమస్యలను తీసుకువచ్చారు . రోడ్లు , డ్రైన్లు , మంచినీటి సౌకర్యం వంటి సమస్యల పరిష్కారంపై మంత్రి కొడాలి నాని మాట్లాడారు . కవుతరంలో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు . కాగా మంత్రి కొడాలి నాని ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు . ప్రచారంలో భాగంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . మసీదులోని జెండాల దగ్గర ముస్లిం మత పెద్దలతో కలిసి మంత్రి కొడాలి నాని ప్రార్ధనలు చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాలేటి చంటి , పాలడుగు రాంప్రసాద్ , ఉప్పాల రాము , పార్టీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు శాయన రవికుమార్ , శ్రీ కొండాలమ్మ దేవస్థానం చైర్మన్ కనుమూరి రామిరెడ్డి , కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పడమట సుజాత , నాయకులు వడ్లమూడి నాగమోహన్ , వడ్లమూడి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు .

# మూలా నక్షత్రం సందర్భంగా కనకదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో శ్రీ సత్యదేవుని తొలి పావాంచ వద్ద కొలువై యున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజున చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు వ్రత పురోహితుడు, కల్యాణ బ్రహ్మ నాగాభట్ల. కామేశ్వర శర్మ, కళ్యాణ బ్రహ్మ చామర్తి.కన్నబాబు ల ఆధ్వర్యంలో చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కూచిభట్ల .ప్రసాద్ మరియు ఆలయ అర్చకులు ప్రయాగ.రాంబాబు తదితరులు హెూమంను శాస్త్రోక్తంగా ప్రారంభించారు.పండితులు గణపతి పూజ,పుణ్యాహవాచనము అనంతరం అమ్మవారికి చండీ,సప్తపతి పారాయణములు,మూల మంత్ర జపములు పఠించారు.అనంతరం 11 గంటలకు పవిత్ర హెూమ గుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు.ఈ కార్యక్రమం లో దేవస్థానం అధికారులు,సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదములు అందజేశారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ 114 వ జయంతి వేడుకలు



గాజువాక: పెదగంట్యాడ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలో బాబు జగ్జీవన్ రావు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి 114 వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ,బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు ఉప ప్రధానమంత్రిగా కేంద్రంలో రక్షణ శాఖ మంత్రిగా కార్మికశాఖ మంత్రిగా రవాణా శాఖ మంత్రిగా డిఫెన్స్ మంత్రిగా పౌరసరఫరాల శాఖ మంత్రిగా అనేక పదవులు చేపట్టి పదవులకే వన్నె తెచ్చిన మహా నాయకుడు బాబు జగ్జీవన్ రావు , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని పొందుపరిచి దాన్ని పార్లమెంటులో అమలు పరిచిన మహా నాయకుడు బాబు జగ్జీవన్ రావు అని కొనియాడారు. అంబేద్కర్ ,బాబు జగ్జీవన్ రావ్ ఇద్దరు దళిత వర్గాలకు రెండు కళ్ళ లాంటి వారని వాళ్లు అమలుపరిచిన రిజర్వేషన్లు ఈ రోజు వరకు కూడా అమలవుతూ రిజర్వేషన్ వల్ల దళిత బడుగు వర్గాలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ మహా నాయకులు పొందుపరిచిన రిజర్వేషన్లను ఏ విధంగా తొలగించాలని ఒక దుర్మార్గమైన ఆలోచనలతో వ్యవహరిస్తోంది ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం అలాగే ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ బడుగు బలహీన వర్గాల జీవనోపాధి మీద దెబ్బ కొట్టడం వలన దీన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య , సభాధ్యక్షులు గంట్యాడ గురుమూర్తి, మరుడు పూడి పరదేశి , వెంకయ్య, కాకినాడ అప్పారావు, శ్రీనివాస్, పెద్దాడ సోమినాయుడు, సట్టా రెడ్డి, ములకలపల్లి ఈశ్వరరావు, వెంకటరమణ, అప్పారావు, గంట్యాడ పైడ్రాజు, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ శ్రీను, పెదపూడి రాము, టి. వెంకటరమణ, పెద్దాడ గుర్నాథ్, ములకలపల్లి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.



*ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 114వ జయంతి వేడుకలు ములగాడ: ములగడ హౌసింగ్ కాలనీ అరుంధతి సేవా సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 114వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 59 వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ విచ్చేసి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.*

# స్టాండింగ్ కమిటీ సభ్యురాలు గా గులిగిందల లావణ్య



ములగాడ: జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు గా 58వార్డ్ కార్పొరేటర్ గులిగిందల లావణ్య ఎన్నికయ్యారు. ఆమె ఎన్నిక పట్ల అభిమానులు, వార్డ్ ప్రజలు,పలువురు ప్రముఖులు సోమవారం కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలని అన్నారు.

# డ్రీమ్ భీమిలి జె ఏ సి ఏర్పాటు

భీమునిపట్నం : భీమిలి లో చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ప్రజలను చైతన్యపరచి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడానికి డ్రీమ్ భీమిలి పేరుతో ఒక జాయింట్ ఏక్షన్ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఆదివారం భీమిలి లో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. భీమిలి లో జరిగే అన్ని కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొనే కర్రోతు రమణ బాబు మృతి తీరని లోటని సమావేశం అభిప్రాయపడింది. తరువాత వక్తలు మాట్లాడుతూ దేశంలో రెండవ మున్సిపాలిటీ , దక్షిణ భారతదేశంలో మొదటి మునిసిపాలిటీ అయిన భీమిలి అభివృద్ధి లో మాత్రం చాలా వెనుకబడి ఉందని అభిప్రాయ పడ్డారు. భీమునిపట్నం లో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులు, మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఈ కమిటీ ని వేస్తున్నట్టు వారు ప్రకటించారు. మౌలిక సదుపాయాలైన రోడ్లు, వసతి లాంటివి ఏర్పాటు చేస్తే సువిశాల సముద్ర తీరం మరియు ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన అద్భుత ప్రదేశాలు, పురాతన కట్టడాలు కల్గిన భీమిలి పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుందని వారు అన్నారు. దాని వలన చాలా మంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ముఖ్యంగా రోడ్ల విస్తరణ మరియు రోడ్ల పై అడ్డదిడ్డంగా పెడుతున్న మార్కెట్ ను సరయిన పద్ధతి లో పెట్టాలని మూకుమ్మడిగా కోరారు. ఈ విషయం పై సోమవారం భీమిలి జోనల్ కమిషనర్ ను కలసి వినతిపత్రం సమర్పించాలని తీర్మానించారు. ఈ సమావేశం జరగడంలో ముఖ్య పాత్ర వహించిన భీమిలి ప్రెస్ క్లబ్ ను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో భీమిలి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తంబి, అడిదం కిషోర్, అంజనీ కుమార్, వర్మ, అసోసియేషన్ ఆఫ్ పీపుల్ పవర్ నుండి భాస్కర్, భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.జనార్దన్, ఫాబ్ ప్రతినిధులు సన్నీ కాళ్ళ, సన్ స్కూల్ అధినేత కె.శ్రీనివాస్, సాగర్ వాకర్స్ క్లబ్ ప్రతినిధి ఆనందరావు, వైసీపీ నాయకులు మైలపల్లి షణ్ముఖరావు, వాసుపల్లి జానీ, గౌరి నాయుడు, కాంగ్రెస్ నాయకులు కదిరి జగన్నాథం, బీజేపీ నాయకులు కంటుభుక్త రామానాయుడు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధి సూర్య శ్రీనివాస్ ముసునూరి, స్టూడెంట్ యునైటెడ్ నెట్వర్క్ అధ్యక్షుడు బసవ కృష్ణ మూర్తి , సీనియర్ న్యాయవాది భరద్వాజ్ పప్పు, ప్రేరణ సంస్థ ప్రతినిధి వి. శ్రీనివాస్, ఆదిత్య ముమ్మిడిశెట్టి, సునీల్ ముమ్మిడిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ స్టేట్ పవర్ లిఫ్టింగ్ అండ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో తల్లి కూతుర్లకు బంగారు పథకాలు



గాజువాక: ఏపీ స్టేట్ పవర్ లిఫ్టింగ్ అండ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో తల్లి రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండిబోయిన లక్ష్మి, కూతురు నవ్యశ్రీ లు బంగారు పథకాలు సాధించారు. ఈ నెల 3, 4 తేదీలలో గంగవరం సీడబ్ల్యూసీలో ఏపీ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అండి బోయిన అప్పారావు ఎం భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మాస్టర్స్ కేటగిరీలో అడ్వకేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండీ బోయిన లక్ష్మి కి పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ లలో గోల్డ్ మెడల్ జూనియర్ కేటగిరిలో అండి బోయిన నవ్య శ్రీ కి బెంచ్ ప్రెస్ పవర్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్ గెలుపొందారు. వీరికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాజువాక నియోజకవర్గ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి చేతుల మీదగా మెడల్స్ సర్టిఫికెట్స్ బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మాల శ్రీను , కిలాడి ముసలయ్య , ఏ కుల వెంకటేష్ గౌడ్ , కడవల ఈశ్వరరావు , నాయుడు సత్య రావు, పేర్ల వెంకటేష్ రంజాన్ తప్పు అప్పారావు , వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోచ్, క్రీడాకారులు ఏపీ పవర్ లెటర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



***బడుగు బలహీనవార్గాల ఆశా జ్యోతి బాబు జగ్ జీవన్ రామ్ అని 76 వార్డు టీడీపీ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు వార్డు పరిధి బాబు జగ్జీవన్ రాం కాలనీ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్, అంబేడ్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరులేనివనీ అన్నారు. కార్య క్రమం లో రమణ, పెంటరావు, ఈశ్వర రావు, దేవుడమ్మ, రాము మాస్టర్, కన్నరావు, శ్రీను, శ్యామ్ తది తరులు పాల్గొన్నారు.***

# వెలమ కార్పొరేటర్లు ఘనంగా సత్కరించిన వెలమ సంక్షేమ సంఘం



విశాఖపట్నం : ఇటీవల జీవీఎంసీ ఎన్నికల్లో వెలమలు కార్పొరేటర్లగా గెలిచినవారు ను ఆదివారము వెలమ భవనం లో సత్కరించారు. ఈ కార్యక్రమం వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చుక్క చిన బాబు ఆధ్వర్యంలో ఎన్నికల్లో గెలిచిన కార్పొరేటర్లు 49 వ వార్డు కార్పొరేటర్ గా అల్లు శంకర్రావును. 57 వ వార్డులో ముర్రు వాణి నానాజీ. 65 వ వార్డు కార్పొరేటర్ గా బొడ్డు నరసింహ పాత్రడు ను వెలమ పెద్దలు మాజీ శాసనసభ్యులు అల్లు భానుమతి తైనాల విజయ్ కుమార్ సంఘం అధ్యక్షులు చొక్కా చినబాబు కార్యదర్శి బండారు రామకృష్ణ, రొంగలి జగన్నాథం, మాజీ వెలమ సంఘం అధ్యక్షులు ఎర్ర సన్యాసినాయుడు, చాలుమూరి అప్పల సత్యనారాయణ, చొక్కాకుల లక్ష్మి వారిని శాలువా కప్పి శీల్డ్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలమల అభివృద్ధి కోసం సంఘము యొక్క సూచనలతో పని చేస్తామని తెలిపారు. వార్డులో అందరినీ కలుపుకొని పోతూ వెలమలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే స్పందిస్తామని తెలిపారు. సంఘం అధ్యక్షుడు చుక్క చిన్నబాబు మాట్లాడుతూ వెలమలకు ఎప్పుడూ అండగా ఉండాలని కోరారు. అలాగే రాబోయే రోజుల్లో 98 వ వార్డులో ఉన్న వెలమలను కలిసి సంఘాలను ఏర్పాటు చేస్తామని అలాగే సంఘ భవనం యొక్క ఆధునీకరణకు ఈ నెలలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు, సంఘము యొక్క భవన ఆధునీకరణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు రాజన్న వెంకట్రావు, రొంగలి వెంకట త్రినాధ రావు, సిరికి పోతురాజు, గునూరు వెంకట రమేష్, జాగరపు రామ నాయుడు, ఎం తమ్మి నాయుడు, కార్యదర్శులు పోలా ప్రసాద్ , సింగంపల్లి రామారావు, చొక్కాకుల రామకృష్ణ,విజయ్ కుమార్, నిరుజోగి ఎర్రినాయుడు, సింగంపల్లి రమణబాబు, మీడియా కన్వీనర్ తమటపు కృష్ణమూర్తి నాయుడు, కార్యవర్గ సభ్యులు అల్లు శంకర్రావు, జీ తిరుపతి నాయుడు తదితర వెలమ నాయకులు పాల్గొన్నారు.

# 46 వార్డు కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్ ను సందర్శించిన డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్



తాటి చెట్ల పాలెం : దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి తరిమికొట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుగా కరోనా బారిన పడకుండా ప్రజలకు కోవిడ్ వ్యాక్సిన్ తిసుకోనివచ్చింది అందులో భాగంగా సోమవారం ఉత్తర నియోజకవర్గం 46 వార్డులో శాంతినగర్ అంగనవాడి కోవిడ్ వ్యాక్స్ సెంటర్ ను సందర్శించిన డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ అక్కడ ఉన్న 45 ఏళ్ళ పైబడి అవ్వా తాతలకు ఈ వ్యాక్సిన్ అనేది కరోన బారిన పడకుండా ఉండటానికి ఎవరికి ఇబ్బంది లేకుండ వుండటానకీ రాష్ట్రప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది అందుకు ప్రతి ఒక్కరూ ఈ యొక్క కోవిడ్ వాక్సిన్ వేసుకునేలా సహకరించాలని చెప్పారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకొని విధంగా సహకరించి అక్కడ వున్నా కోవిడ్ వ్యాక్సిన్స్ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు ,కె చిన్నా ,ఎన్ కృష్ణ ,కె.రామరావు ,రమణరెడ్డి , కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్ సిబ్బంది ,డాక్టర్స్ ,ఏనేమ్స మరియు ఆశా వర్కర్లు సచివాలయం సిబ్బంది వాలెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



విశాఖపట్నం : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విశాఖ మ్యూజియం సమీపంలో బీచ్ రోడ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ది దళిత సేవ సేన.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సేవా సంఘం .రాష్ట్ర అధ్యక్షులు మాదాసు నగేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉన్న కొంత మంది రాజకీయ నాయకులు దళితులు మీకు ఎందుకురా రాజకీయం మీకెందుకురా పదవులు అంటున్న నేటి సమాజంలో ఆనాడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి ని ఆదర్శంగా తీసుకోవాలి అని భారతదేశపు బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన బాబు జగజ్జీవన్ రామ్ మొట్టమొదటి భారతదేశపు ఉపరాష్ట్రపతిగా మనకి ఎన్నో సేవలు అందించిన ఆయన అందరికి ఆదర్శంగా నిలిచారు ఆనాడు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని రాజకీయ ప్రస్థానం లోనే బడుగు బలహీన వర్గాలకు ఒక దిశ గా మారిన బాబు జగజ్జీవన్ రామ్ గారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని మరియు యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన పేర్కొన్నారు నేటి ఆధునిక సమాజంలో ఎంతో మంది విద్యావంతులు ఎన్నో రకాల చట్టాలు బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉన్న 85.శాతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు ఉన్న మన భారతదేశంలో రాజకీయాలకు దూరంగా ఉండటం వల్లనే దేశంలో దళిత బహుజనుల పై ఇప్పటికి దాడులు జరుగుతూనే ఉన్నాయి ఇకనైనా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ గారి పట్టుదల ఆదర్శాన్ని ప్రతి ఒక్క బహుజనులు ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చి భారత దేశ వ్యాప్తంగా దళితుల ఐక్యతను చాటిచెప్పాలి అని ఆయన కోరారు .

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షులు వీర సతీష్ ,మరియు మాలమహానడు రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు చారేంద్ర తదితర దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు




# 46 వార్డ్ లో డా" బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొన్నా డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్

తాటి చెట్ల పాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 46వ వార్డ్ లో కస్తూరి నగర్ అంబేద్కర్ సేవ సంఘం నందు సోమవారం వైయస్ ఆర్ సిపి పార్టీ ఆధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ కుమార్ చేతులు మీదగా డా" బాబు జగ్జీవన్ రామ్కి పూలమాళలు వేసి అనంతరం వృద్దులు కు, పిల్లలకు పండ్లు బిస్కెట్స్ పాకెట్స్ ఆయన చేతులు మీదగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సేనాపతి. అప్పారావు , కె చిన్నా, కె ఈశ్వర్ రావు, జి. అప్పారావు, ఎన్. కృష్ణ, కె లావణ్య, ఎన్వీ. రమణ, దూది నర్సింగ్ రావు, నారాయణా రెడ్డి, అప్పల రెడ్డి, రమణ రెడ్డి, కె రామరావు, యస్ రామారావు, దుర్గా భవాని, తార్కేష్, వి శ్రీను, అనిత, అనిల్ శర్మ, సింహాద్రి, సురేష్, విజయ లక్ష్మి మరియు అంబేద్కర్ సేవా సంఘం ప్రెసిడెంట్ ఎం. ఆనంద్ అధిక సంఖ్య లో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చిగుళ్ల వ్యాధి.. లక్షణాలు.. చికిత్స




మన దేశంలోని చాలామంది లో చిగుళ్ల జబ్బులతో బాధపడే వారు ఎక్కువ. ఈ చిగుళ్ల వ్యాధులు ముదిరిపోయి, సమస్య పంటి ఎముక వరకూ వ్యాపిస్తే గానీ సాధారణంగా నొప్పి ఉండదు. అందుకే చిగుళ్ల వ్యాధులను గుర్తించడం అంత తేలిగ్గా సాధ్యంకాదు. అవగాహన కూడా తక్కువే. కొన్ని ప్రాథమిక లక్షణాలు ఉన్నప్పుడు చిగుళ్ల వ్యాధి ఉన్నట్లు గుర్తించి దాన్ని సరిచేసుకోవాలి. చిగుళ్ల వ్యాధిలో రెండు దశలు ఉంటాయి అవి.

**జింజివైటిస్:**

ఈ దశలో చిగుళ్ల జబ్బు తీవ్రత అంతగా ఉండదు. చిగుళ్లు ఎర్రగా వాచి ఉంటాయి. ముట్టుకుంటే జివ్వుమంటాయి. బ్రష్ చేసు కున్నప్పుడు రక్తస్రావం కావచ్చు. అయితే మన దేశంలో సాధారణంగా ఏదో కారణంవల్లగానీ, బ్రష్ చేసుకునే సమయంలో ప్రతి ఐదుగురిల ముగ్గురికి రక్తస్రావం ఉంటుంది. పైగా జింజివైటిస్‌ల నొప్పి ఉండదు. ఈ కారణాలవల్ల చాలా సందర్భాల్లో ఏళ్ల తరబడి ఈ వ్యాధిని గుర్తించలేని పరిస్థితి ఉంటుంది. అందువల్ల సాధారణంగా దంతవైద్యులను కలిసినప్పుడు ఈ వ్యాధి బయటపడుతుంది.

**పెరియోడాంటైటిస్:**

ఈ దశలో ఇన్ఫెక్షన్ తీవ్రత ఎక్కువగా ఉండి చిగుళ్లలో పుండ్లు ఏర్పడటం, దంతాలు దూరంగా జరిగిపోవడం, దంతాల మధ్య సందులు పెరగడం జరుగుతాయి. దీంతో శాశ్వత దంతాలు వదులుకావడం, ఊడిపో వడం కూడా జరుగవచ్చు. దంతం ఎముక వరకు వ్యాధి పాకడం వల్ల జింజివైటిస్ అన్న చిన్న సమస్య పెరియోడాంటైటిస్ దశకు చేరుకుంటుంది. కొద్దిపాటి ముందుజాగ్రత్త లతో జింజివైటిస్ దశ, పెరియోడాంటైటిస్ దశలోకి మారకుండా నివారించవచ్చు.

**వ్యాధిని గుర్తించడం (డయాగ్నోజ్) ఇలా:**

**నోటి దుర్వాసన..**

నోటి దుర్వాసన సమస్యను వైద్య పరిభాషల హాలిటోసిస్ అంటారు. దాదాపు 80 శాతానికిపైగా చిగుళ్ల వ్యాధి వల్లనే నటి దుర్వాసన వస్తుంటుంది. కేవలం 20శాతం మందిలో మాత్రమే ఇది అసిడిటీ, సైనసైటిస్, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌వల్ల కావచ్చు. ఇది ఒక సాంఘిక సమస్య. సాధారణంగా దీనివల్ల కుటుంబ సభ్యులే ఎక్కువగా ఇబ్బందిపడ తారు. ఈ సమస్య కనిపించినప్పుడు చిగుళ్ల వ్యాధి ఉందేమనని అనుమానించి తప్పని సరిగా దంతవైద్యులను సంప్రదించాలి. పళ్లు వదులుకావడం అన్న బాహ్య లక్షణంతో, ఒక్కోసారి పళ్లు ఊడిపోవడంతో, ఎక్స్‌రే పరీక్షతో చిగుళ్లపై తీవ్రత ఏ మేరకు ఉందో గుర్తించవచ్చు.

**లక్షణాలు:**

సాధారణంగా చిగుళ్ల వ్యాధులను ఈ కింది లక్షణాలతో గుర్తించవచ్చు.

బ్రష్ చేసినప్పుడు, ఏదైనా గట్టి వస్తువును కొరికినప్పుడు చిగుళ్ల నంచి రక్తం కారడం. నోటిలో ఎక్కువగా లాలాజలం ఊరుతున్నట్లు అనిపించడం. చిగుళ్ల క్రమంగా తగ్గిపోతున్న ట్లుగా అనిపిస్తూ, అద్దంలో చూసుకున్నప్పుడు క్రమంగా దంతాలపై నుంచి చిగురు కిందికి దిగుతున్నట్లుగా అనిపిస్తుంది. చిగుళ్లపై బుడిపెల్లా వచ్చి, అక్కడ చీము పట్టడం. నోటి దుర్వాసన వస్తుండటం.

పళ్లమధ్య సందులు రావడం, దాంతో పంటి మధ్య దూరం పెరిగి తిన్న ఆహార పదార్థాలు అక్కడ ఇరుక్కుపోవడం, అందుకే తిన్న తర్వా తప్రతిసారీ పళ్ల మధ్య సందుల్లో ఆహార పదార్థాలు చేరుతున్నాయనే అంశాన్ని గుర్తిస్తే తప్పనిసరిగా దంతవైత్యులతో పరీక్షలు చేయించుకోవడం అవసరం.

**చికిత్సలు:**

**క్యూరటాజ్...** చిగుళ్ల వ్యాధి జింజివైటిస్ అన్న ప్రాథమిక దశలో ఉంటే క్యూరటాజ్ అనే చికిత్స అవసరమవుతుంది.

**ఫ్లాప్ చికిత్స...**

చిగుళ్ల వ్యాధి జింజివైటిస్ అనే దశను దాటి పెరియోడాంటైటిస్ అనే దశకు చేరితే దానికి ఫ్లాప్ చికిత్స అవసరమవుతుంది.

**బోన్ గ్రాఫ్టింగ్...**

చిగుళ్ల వ్యాధి వల్ల పంటి ఎముక బలహీనమైపోతే దాన్ని దృఢపరచడానికి బ్రోన్ గ్రాఫ్టింగ్ అనే చికిత్స చేయాల్సి ఉంటుంది.

**నివారణ ఇలా...**

ఈ సమస్యలన్నింటినీ నివారించడానికి రోజు రెండుసార్లు ఫ్లోరైడ్ ఉన్న టూత్‌పేస్టుతో బ్రష్ చేసుకోవాలి. పళ్ల మధ్యలో బ్రష్ చేరలేని చోట ఉండే పాచిని తొలగించడానికి ఫ్లాసింగ్ (దారం వంటి దానితో పళ్ల మధ్యన ఉండే ప్రాంతంలో శుభ్ర చేయడం) చేసుకోవాలి. చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు, పిండిపదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాలను పరిమితంగా తీసుకోవాలి.

నోటికి అతుక్కుపోయే ఆహారాలు, స్నాక్స్‌ను తక్కువగా తీసుకోవాలి. తందాలకు బలం చేకూర్చే సమతుల పోషకాహారం తీసుకోవాలి. సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తులను వాడే అలవాటును పూర్తిగా మానేయాలి. పళ్లను శుభ్రం చేయడం అన్నది కేవలం బ్రషింగ్‌వల్ల మాత్రమే సాధ్యంకాదు. అందుకే రోజూ రెండు సార్లు బ్రష్ చేసినప్పటికి, రోజుకు కనీసం ఒకసారి మౌత్‌వాష్‌తో శుభ్రం చేసుకుంటే నోటిలోని బ్యాక్టీరియా పెరుగుదల అదుపులో ఉంటుంది. టూత్‌బ్రష్ అన్నది మెకానికల్ క్లీనింగ్‌కు ఉపయోగపడితే, మౌత్‌వాష్ అన్నది కెమికల్ క్లీనింగ్‌కు ఉపయోగపడుతుంది.

డెంటిస్ట్ సూచించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి ఆర్నెల్లకు ఓసారి ఇంటిలోని కుటుంబ సభ్యులంతా స్కేలింగ్ ప్రక్రియ ద్వారా శుభ్రం చేయించుకోవడం అవసరం. దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు (సైడ్‌ఎఫెక్ట్స్) ఉండవు. పళ్లు అరిగిపోతాయన్నది, దంతాలు వదులైపోతాయ న్నది, పళ్ల మధ్య సందులు వస్తాయన్నది కేవలం అపోహ మాత్రమే.

**గుర్తుంచుకోవాల్సిన అంశం:**

చిగుళ్ల వ్యాధులు వచ్చినవారిని పరిశీలిస్తే చాలామట్టుకు కుటుంబ సభ్యులలో వంశపారంపర్యంగా ఈ వ్యాధి కనిపించే అవకాశాలు ఎక్కువ. కాబట్టి పళ్లు వదులై పడిపోయిన కుటుంబ చరిత్ర (ఫ్యామిలీ హిస్టరీ) ఉన్నవారు తప్పనిసరిగా దంతవైద్యు డిని సంప్రదించాలి. అంతేకాదు.. చిన్న వయ సులోనే ఎవరికైనా పళ్లు ఊడిపోతే వారి పిల్లలు మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.


**జాగ్రత్తలు:**

ఐదేళ్లుగా ఎప్పుడూ దంతవైద్యుడిని కలిసి ఏ రకమైన దంత వైద్య చికిత్సను తీసుకోని వారిలో చిగుళ్ల వ్యాధులు ఉండే అవకాశం చాలా ఎక్కువ. కాబట్టి మీరు ఈకోవలోకి వచ్చేవారైతే తప్పనిసరిగా దంతవైద్యుడిని కలవాలి. కేవలం దంత సంబంధమైన సమస్యలు వచ్చినప్పుడే కాకుండా ప్రతి ఆర్నెల్లకు ఓ మారు విధిగా దంతవైద్యుడితో పళ్ల పరీక్షలు చేయించుకోవాలి. ఇంట్లోని కుటుంబ సభ్యులంతా ఈ నియమాన్ని తప్పనిసరిగా పాటించాలి.

**బ్రషింగ్‌లో జాగ్రత్తలు:**

బ్రష్ చేసుకునేందుకు మృదువైన బ్రిజిల్స్ ఉన్న బ్రష్‌నే వాడండి. కిందివరసలో చిగుళ్లూ, పళ్లూ కలిసే చోటు వరకు నిలువుగా బ్రష్ చేసుకోండి. చాలా మృదువుగా బ్రష్ చేసుకోండి. రఫ్‌గా బ్రష్ చేసుకుంటే అది మీ చిగుళ్లకు హాని చేకూర్చవచ్చు. అలాంటప్పుడు అవి త్వరగా వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుంది. చేత్తో చిగుళ్లపై మృదువుగా మసాజ్ చేసినట్లు రుద్దితే దంతాల ఆరోగ్యం మెరుగుపుడుతుంది.

# కాఫీతో గుండెకు చేటు



యాంత్రిక జీవితంలో కాస్తంత రిలీఫ్ కోసం దమ్ము (పొగ తాగడం) కొట్టడం, ఘుమఘుమలాడే ఓ మంచి కాఫీ లేదా టీ సేవించడం సహజంగా చేస్తుంటాం. ఈ రెండింటిలో పొగ వల్ల కలిగే హాని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. అదేసమయంలో వెచ్చగా గొంతులోకి జారుతూ సేదతీర్చే కాఫీ సేవనంతో కాస్తంత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా కొందరు వ్యక్తులు అల్పాహారం తీసుకున్న తర్వాత కాఫీ సేవిస్తుంటారు. అలాగే, రోజువారీ విధుల్లో భాగంగా కాస్తంత ఒత్తిడికి గురైనపుడు కూడా కాఫీని తాగుతుంటారు. వాస్తవానికి ఒక రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు తీసుకునే కాఫీ ప్రియులు అదనంగా మరో కప్ తీసుకుంటే అనారోగ్యానికి ముప్పు తథ్యమని తాజాగా నిర్వహించిన ఒక సర్వేలో వెల్లడైంది. కప్పుల కొద్ది కాఫీ తాగే వారిలో కెఫీన్ ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఇది రక్తపు పోటును పెంచుతుందని తద్వారా ధమనులు మొద్దుబారు తుందన్నారు.

పైపెచ్చు.. గుండె వేగాన్ని పెంచే ఒత్తిడి హార్మోన్ స్థాయిలను పెంచుతుందన్నారు. ఈ విషయం అమెరికాకు చెందిన హార్వర్డ్ మెడికల్ స్కూల్ నిపుణులు 400 మందిపై గుండెపోటు బాధితులపై జరిపిన సర్వేలో వెల్లడైనట్టు డైలీ టైమ్స్ పత్రిక పేర్కొంది.

# తమలపాకూ ఓ ఔషధమే!


శరీరానికి తాంబూల సేవనం చాలా ఉపయోగకరమైనది. ఎముకలకు మేలు చేసే కాల్షియం, ఫోలిక్ యాసిడ్, ఎ విటమిన్. సి.విటమిన్ లు తమలపాకులో పుష్కలంగా వున్నాయి. తాంబూలం రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. తమలపాకు ఔషధం లాంటిది. ఔషధాల మాదిరిగానే దీనినీ పరిమితంగానే వాడుకోవాలి. తాంబూలానికి పొగాకును కలిపి తింటే సబ్మ్యూకస్ ఫైబ్రోసిస్ వంటి ప్రమా దకరమైన నోటి వ్యాధులు వచ్చే అవకాశం ఉం టుంది. సబ్మ్యూకస్ ఫైబ్రోసిస్ అనేది నోటి క్యాన్సర్‌కి ముందు స్థితి. సున్నంవల్ల ఆస్టియో పోరోసిస్ (ఎము కలు గుల్లబారటం) రాకుండా ఉంటుంది; తమలపాకు రసం సున్నంలోని క్యాల్షియంను శరీరాంతర్గత భాగాల్లోకి చేరవేస్తే తమల పాకుకు చేర్చి వక్కపొడి లాలాజలాన్ని విడుదలయ్యేలా చేసి అరుగుదలకు సహయపడుతుంది. ఔషధంగా తమలపాకుని వాడుకోద లిస్తే, రసం పిండి 1-2 చెంచాల మోతాదులో తీసుకోవాలి. ప్రతి రోజూ 7 తమలపాకులను ఉప్పుతో కలిపి ముద్దగా నూరి వేడి నీళ్లతో తీసుకుంటే బోధ వ్యాధిలో చక్కని ఫలితం కనిపిస్తుంది.

ప్రతి రోజూ రెండు నెలలపాటు ఒక తమలపా కును పది గ్రాముల మిరియం గింజలను కలిపి తిని వెంటనే చన్నీళ్లు తాగుతుంటే స్థూలకాయులు సన్నగా నాజూగ్గా తయారవుతారు. స్వర్ణక్షీరి, విడం గాలు, ఇంగిలీకం, గంధకం, చక్రమర్ధ, చెంగల్వ కోష్టు, సింధూరం వీటిని ఉమ్మెత్త ఆకులతోనూ, వేప చెట్టు బెరడుతోనూ, తమలపాకుతోనూ కలిపి ముద్దగా నూరి చర్మంమీద లేపనం చేస్తే ఎగ్జిమా, తామర, దురదలు వంటి చర్మవ్యాధుల్లో ఉపశ మనం లభిస్తుంది. తమలపాకు రసం, తేనె సమపాళ్లలో కలిపి కళ్లలో డ్రాప్స్‌గా వేసుకోవాలి. (వైద్య పర్యవేక్షణ అవసరం) తమలపాకు రసం, తులసి రసం, అల్లం రసం, మిరియాలు పొడి, తేనె లను కలిపి నాకిస్తే పిల్లల్లో జలుబు, దగ్గు తగ్గు తాయి.

చెవుల మీద తమలపాకులను వేసి కట్టుకుంటే తలలో చేరిన వాతం శాంతించి తల నొప్పి తగ్గుతుంది. తమలపాకు రసాన్ని పాలతో కలిపి తీసుకుంటే మహిళల్లో కనిపించే పిశాచ బాధలు, క్షణికావేశాలు తగ్గుతాయి.




# షాంపూతో తలస్నానం మంచిదేనా?



జట్టు వత్తుగా ఉండాలని..ఆకర్షణీయంగా కనిపించాలని..అందరి దృష్టి తమ మీదనే ఉండాలని తహతహలాడుతుంటారు. కానీ కేశాలతో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటుంటారు. ఇందుకు మార్కెట్లో దొరికే ఏవో ఒక షాంపూలు పెట్టుకుని స్నానం చేసేస్తుంటారు. మంచి షాంపూను ఎన్నుకోవడం తెలియని వారికి కొన్ని చిట్కాలు... కురులు ఆరోగ్యంగా ఉండాలంటే షాంపూలే వాడకుండా వాటితో పాటు కండీషనర్లు కూడా వాడాలి. మొదటిసారి షాంపూతో తల కడిగితే మురికి పూర్తిగా పోతుంది. రెండోసారి షాంపూ వాడినప్పుడు తలలో ఉన్న నూనె పొర తొలగిపోతుంది. ప్రతి రోజు తలస్నానం చేయాలి. కుదరనిపక్షంలో వారంలో కనీసం రెండు సార్లైనా చేయాలి. అప్పుడే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. షాం పూలు కొనేముందు వాటిపై రాసి ఉన్న వివరాలను చదివితే పి.హెచ్ శాతాని గుర్తించవచ్చు. ఔషధ గుణాలనున్న షాంపూల్లోనూ పి.హెచ్. శాతం లభిస్తుంది. కాబట్టి వీటిని ఎంచుకోవచ్చు. యాసిడ్, బేసిక్, న్యూట్రల్ వంటి రకాల్లో షాంపూలు లభిస్తాయి. బేసిక్ రకాలన్నీ గాఢత ఎక్కువగా ఉన్న షాంపూలని తెలుసుకోవాలి. వీటిని ఎంత తక్కువ వాడితే అంత మంచిది. పి.హెచ్. శాతాన్ని బట్టి షాం పూలను ఎంచుకోవాల్సి ఉంటుంది. పి.హెచ్ శాతం 5.5 ఉన్న షాంపూ లను మాత్రమే వాడాలి. ఈ షాంపూలను వాడడం వల్ల చుండ్రు సమస్య తగ్గే అవకాశం ఉంది. ఎన్నో ఏళ్లుగా వాడుతున్నాం కదా! వాటిని వాడటంలో ఇంకా తప్పులు చేస్తామా అనిపించవచ్చు. కానీ, నిజాలు తెలిసే దాకా కొన్ని తప్పులు అలా కొనసాగుతూనే ఉంటాయి. అందువల్ల ఇంకా దొర్లుతున్నాయేమో ఒకసారి చెక్ చేసుకోవడం మేలు... మార్కెట్లో ఎన్నో రకాల షాంపూలు దొరుకుతుంటాయి. కానీ, వాటిల్లో ఏవి తలకు బాగా సరిపోతాయో తెలుసుకుని వాడటం శ్రేయస్కరం. ప్రత్యేకించి డ్రై, ఆయిలీ, బ్రిటిల్ వీటిల్లో మీ జుత్తు ఏరకానికి సంబంధించిందో మీరు తెలుసుకోవాలి. వాటికి ఏ రకం షాంపూ వాడాలో అవసరమైతే హెయిర్ స్టైలిస్ట్‌ను గానీ, ట్రికాలజిస్టును గానీ ఒకసారి కలవడం మేలు.షాంపూ కమ్ కండీషనర్‌లను మీరు వాడకపోవడమే మంచిది. ఎందుకంటే షాంపూ, కండీషనర్ ఒకే దాంట్లో ఉండడం వల్ల ఏ ప్రయోజనమూ రాదు. వాటిని మానేస్తే, తల ఆరోగ్యానికే కాకుండా అనవసరమైన ఖర్చు కూడా తగ్గుతుంది. ఏ ఒకే రకం షాంపూనూ ఎల్లకాలం వాడకూడదు. అలా వాడటం వల్ల తల మీద ఒక మార్పు వచ్చి ఆ షాంపూ పనిచేయకుండా పోతుంది.షాంపూ వాడటానికి ముందు జుత్తు ఆరి ఉండాలి. లేదంటే అందులోని అంశాలు మీ జుత్తుమీద పనిచేయలేకపోతాయి. దీని కోసం షవర్ కింద రెండు మూడు నిమిషాలు ఉండాలి.


వెంట్రుక చివర్లే కాకుండా వాటి కుదుర్ల మీద కూడా పనిచేయడం షాంపూల ఉద్దేశం. అందువల్ల షవర్ కింద ఉన్నప్పుడు జుత్తు చివర్లతో పాటు వాటి కుదుర్ల దాకా శుభ్రమయ్యేలా చేసుకోవాలి. రోజూ కాకుండా రెండు రోజులకు ఒకసారి మాత్రమే షాంపూను వాడాలి. ఒకవేళ జుత్తు జిగటగా ఉందనిపిస్తే స్వల్పంగా డ్రై షాంపూను వాడవచ్చు. దీనివల్ల జుత్తు ఆకర్షణీయంగా మారుతుంది కూడా.


# వేడినీటి స్నానం ఎక్సర్‌సైజుతో సమానం

లండన్: రోజంతా పనిచేసి అలసిపోయి ఇంటికి రాగానే వేడి నీటితో స్నానం చేస్తే ఎంతో హాయిగా ఉంటుంది. అలసట నుంచి శరీరం, ఒత్తిడి నుంచి మనసు ఉపశమనం పొందుతుంది. ఇవన్నీ మనకు తెలిసిన విషయాలే. కానీ వేడినీటితో స్నాన్నం.. చిన్నపాటి ఎక్సర్‌సైజుతో సమానమని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. అంతేకాదు.. ప్రతిరోజూ వేడినీటితో స్నానం చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా ఉంటామని, రక్తపోటు, మధుమేహం వంటివి కూడా తగ్గుతాయంటున్నారు. 2,300 మందిపై పరిశోధన చేసి ఈ నిర్ణయానికి వచ్చారు. పరిశోధన కోసం ఎంపికచేసిన వారితో 30 నిమిషాలు బ్రిస్క్‌వాక్ చేయించారు. దీంతో వారిలో 140 కేలరీలు ఖర్చయినట్లు గుర్తించారు. ఆ తర్వాత వేడినీటితో సంపూర్ణ స్నానం చేయమన్నారు.

ఈసారి కూడా 140 కేలరీలు ఖర్చయినట్లు గుర్తించారు. అంటే ఓ వేడి నీటి స్నానం.. 30 నిమిషాల బ్రిస్క్ వాకింగ్‌తో సమానమని తేల్చారు. అయితే అరగంట సైక్లింగ్ చేస్తే 630 కేలరీలు ఖర్చవుతాయని, వేడి నీటి స్నానంతో ఇంత పెద్దమొత్తంలో కేలరీలు ఖర్చు కాలేవని గుర్తించారు.

# ఆరిపోయిన లివర్ స్విచ్ వెలిగింది..!



వతీకాలేయం..

మన శరీరంలోని అన్ని అవయవాల్లోకీ పెద్దదీ, ప్రత్యేకమైనదీ. అందుకే రక్తసరఫరా విషయంలో కూడా మిగిలిన అన్ని శరీర భాగాలకు ఒకలా ఉంటే, కాలేయానికి మాత్రం ప్రత్యేకంగా ఉంటుంది. సాధారణంగా శరీర భాగాలన్నింటి నుంచి కార్బన్‌డయాక్సైడ్‌తో కూడిన రక్తం గుండెకు, అక్కడి నుంచి ఊపిరితిత్తులకు చేరుతుంది. ఊపిరితిత్తుల్లో వాయుమార్పిడి ద్వారా కార్బన్‌డయాక్సైడ్ తొలగిపోయి, రక్తంలోకి ఆక్సిజన్ చేరుతుంది. ఈ ఆక్సిజన్‌యుత రక్తం తిరిగి గుండెకు చేరుతుంది. గుండె దీన్ని అన్ని శరీర భాగాలకు సరఫరా చేస్తుంది. శరీరంలో కింది వైపు ఉన్న అవయవాలన్నింటి నుంచి ఇన్‌ఫీరియర్ వీనకావా అనే అతి పెద్ద సిర గుండెకు రక్తాన్ని తీసుకువస్తుంది. అయితే జీర్ణ వ్యవస్థకు చెందిన అవయవాల నుంచి రక్తం కాలేయానికి కూడా సరఫరా అవుతుంది. ఆహారం జీర్ణం అయిన తరువాత రక్తం నుంచి పోషకాలను గ్రహించడానికి అది కాలేయానికి వెళుతుంది. ఇలా జీర్ణవ్యవస్థ నుంచి కాలేయానికి రక్తం సరఫరా అయ్యే మార్గాన్ని పోర్టల్ మార్గం అనీ, ఆ రక్తనాళాన్ని పోర్టల్ సిర అనీ అంటారు. ఇందులో తక్కువగా అంటే దాదాపు 60 శాతం మాత్రమే ఆక్సిజన్ ఉంటుంది. అదేవిధంగా గుండె నుంచి హెపాటిక్ ధమని ద్వారా 98 శాతం ఆక్సిజన్‌ను కలిగివున్న రక్తం కాలేయానికి సరఫరా అవుతుంది.

సాధారణంగా ఏ కారణం వల్లనైనా పోర్టల్ సిర మార్గంలో ఎక్కడైనా రక్తంలో అడ్డంకులు ఏర్పడితే, మందుల ద్వారా వాటిని తొలగించి, అవసరమైన సర్జరీ చేసేస్తారు. కాని పైన చెప్పిన పేషెంటు విషయంలో ఈ అడ్డంకు పోర్టల్ సిరలో ఎక్కడో ఒకచోట అని కాకుండా మొత్తం పోర్టల్ మార్గం బ్లాక్ అయిపోయింది. దీన్ని పోర్టో - మీసెంట్రిక్ థ్రాంబోసిస్ అంటారు. దాంతో కాలేయానికి రక్తసరఫరా ఆగిపోయింది. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితిలో కాలేయ మార్పిడి చేయడం దాదాపు అసాధ్యం. విజయవంతం అయ్యే అవకాశం దాదాపుగా ఉండదనే చెప్పాలి. సాధారణ స్థితిలో పేగుల నుంచి రక్తం పోర్టల్ సిర ద్వారా కాలేయాన్ని చేరుతుంది. అదేవిధంగా మిగిలిన శరీర భాగాల నుంచి ఇన్‌ఫీరియర్ వీనకావా ద్వారా గుండెకు చేరుతుంది. ఇక్కడ ఈ రెండు మార్గాలకు మధ్య బ్రిడ్జ్ వేశారన్నమాట. అంటే కాలేయానికి, ఇన్‌ఫీరియర్ వీనకావాకి మధ్యలో ఒక బైపాస్ నాళాన్ని నిర్మించారు. దాంతో రక్తం పేగుల నుంచి ఇన్‌ఫీరియర్ వీనకావాకి, దాని నుంచి గుండెకు, తరువాత గుండె నుంచి కాలేయానికి చేరేలా రూపొందించారు. దీన్నే కావల్ ట్రాన్స్‌పొజిషన్ లేదా కావల్ స్విచ్ ఆపరేషన్‌గా వ్యవహరిస్తారు. పదమూడున్నర గంటల సుదీర్ఘ శ్రమ అనంతరం ఆపరేషన్ సక్సెస్ అయింది. కాలేయ మార్పిడి చేసినప్పటికీ కొత్త కాలేయానికి రక్త సరఫరాలో అంతరాయం లేకపోవడంతో పదిరోజుల్లో రోగి కోలుకునేందుకు వీలయింది. ఎన్ని ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసినా, ఇలాంటి సంక్లిష్టమైన, సవాలుతో కూడిన కేసు ఇదే మొదటిసారి. ఊపితిత్తులు బలహీనంగా ఉన్నప్పటికీ, వెంటిలేటర్ మీద ఉన్న రోగి ఇలా లేచి తిరగడం ఈ ఆధునిక చికిత్స ఫలితమేనంటారు ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్ టామ్ చెరియన్. సిర్రోసిస్‌తో కాలేయం దెబ్బతిన్నది. కాలేయ మార్పిడి తప్ప గత్యంతరం లేదు. కాలేయ దాత కూడా అందుబాటులో ఉన్నారు. కాని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసే పరిస్థితి లేదు. బతికినన్నాళ్లూ బతుకుతాడు.. అంతేగాని కాలేయ మార్పిడితో మరింత ప్రమాదాన్ని తెచ్చిపెట్టలేం అన్నారు డాక్టర్లు. ఏ అవయవానికైనా రక్తసరఫరా సక్రమంగా ఉంటే ఏ చికిత్స అయినా సులువుగా చేయవచ్చు. కాని రక్త సరఫరాలోనే సమస్య ఉంటే..? ఈ సమస్యనే సవాలుగా తీసుకున్నారు డాక్టర్లు. రక్తసరఫరాలో అంతరాయం ఉన్న కాలేయానికి మొట్టమొదటిసారిగా కావల్ ట్రాన్స్‌పొజిషన్(స్విచ్) విధానంలో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశారు కేర్ హాస్పిటల్‌కి చెందిన డాక్టర్ టామ్ చెరియన్.

కాళ్లూచేతుల పైన రోమాలు ఎక్కువగా ఉన్నాయని బాధపడుతున్నారా? దీనిలో కూడా పాజిటివ్ చూడండి. ఇలా ఎక్కువ రోమాలున్నవాళ్లలో తెలివితేటలు, ఐక్యూ లెవల్స్ ఎక్కువగా ఉంటాయట. ఒక దశ వచ్చేవరకు మన శరీరంలోని ప్రతి భాగం పెరుగుతూ ఉంటుంది.

యుక్తవయసు వచ్చిన తరువాత వీటి పెరుగుదల ఆగిపోతుంది. కాని చెవి, ముక్కు విషయంలో మాత్రం ఇలా జరగదు. వాటిలో పెరుగుదల ఆగిపోదు. వేళ్లపై ఉండే గుర్తులే (ఫింగర్ ప్రింట్స్) కాదు, నాలుక పైన కూడా టంగ్ ప్రింట్స్ కూడా ఒకరిని పోలి మరొకరికి ఉండవు. అదాదాపు 10 మిలియన్లకు పైగా వివిధ రకాలైన రంగుల షేడ్స్‌ను మన కళ్లు గుర్తించగలుగుతాయి. వాటిలో తేడా కనిపెట్టగలుగుతాయి. మన కన్ను డిజిటల్ కెమెరా లాంటిదే. ఇది 576 మెగా పిక్సెల్ సామర్థ్యాన్ని కలిగివుంది. మన శరీరంలో ఉండే బాక్టీరియా అన్నీ కలిపితే దాదాపు 4 పౌండ్ల బరువు తూగుతాయి. క్యాన్సర్లలో వందకు పైగా రకాలున్నాయి.

# డా. బాబు జగ్జీవన్రామ్ విగ్రహానికి పూలమాల వేసిన మేయర్





విశాఖపట్నం :- దళిత వర్గాల ఆశాజ్యోతి సమతా వాదిఅయిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 114వ జయంతి సందర్భంగా జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సోమవారం, జివిఎంసి అధికారులతో కలిసి బీచ్ రోడ్డులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. గాంధీ ఆశయ సాధనకు వారు పనిచేశారని, స్వాతంత్రం సాధనకు గాను ఎన్నోసార్లు లాఠీ దెబ్బలు తిని, జైలుకు కూడా వెళ్లారు అని, స్వతంత్ర భారతదేశానికి అనేక మంత్రిత్వ శాఖలు నిర్వహించారని, పేదల అభ్యుదయానికి ఎంతో కృషి చేశారని, చివరగా ఆయన 1986 జులై 6వ తేదీన స్వర్గస్తులయ్యారని అన్నారు. ఆయన జీవితమంతా దేశభక్తికి అంకితం చేసారని, నవభారత నిర్మాణానికి నాలుగు దశాబ్ధాలపాటు ఎనలేని కృషి చేశారని అందువలన బాబు జగ్జీవన్ రామ్ పాత్ర మనకు చిరస్మరణీయమైనది అని మేయర్ తెలిపారు. అనంతరం, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ ఒక గొప్ప ఆదర్శవంతమైన వ్యక్తి అని ముఖ్యంగా దళితుల పట్ల జరుగుతున్నఅన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటంలో ఒక కార్యకర్తలా పనిచేశారని, ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారని స్వతంత్ర భారతదేశంలో ఎన్నో మంత్రిత్వ శాఖలను క్యాబినెట్ హోదాలో నిర్వహించారని కొనియాడారు. ఆయన జీవితమంతా పేద ప్రజల అభ్యుదయానికి కృషి చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ ఎ.వి. రమణితో పాటు ఇతర అధికారులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ కొత్త టీం రడీ ...

## గ్రేటర్ డిప్యూటీ మేయర్-2 గా కట్టమూరి సతీష్ నియామకం

### గ్రేటర్ ఫ్లోర్ లీడర్లుగా బాణాల శ్రీనివాస్, కంప హనోక్ నియామకం



విశాఖపట్నం : ఇటివలే జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించడం విదితమే అయితే ఎన్నికల్లో ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె .రాజు పాత్ర కీలకంగా కనిపిస్తుంది .

ఆయన కృషిని గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ .జగన్ ఉత్తర నియోజక వర్గం లో గెలుపొందిన నాయకులకు గ్రేటర్ విశాఖ లో సముచిత స్థానం కల్పించారు .

ఈమేరకు సోమవారం అదనపు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా కట్టమూరి సతీష్ ను నియమిచ్చాగా ,ఫ్లోర్ లీడర్ గా బాణాల శ్రీనివాస్ , వైసీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా కంపా హనోక్ , అల్లు శంకర్ రావు , 50 వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ ను నియమిచ్చారు .మహా నగర పాలక సంస్థ కోప్షన్ మెంబెర్ గా ప్రముఖ న్యాయవాది సేనాపతి అప్పారావు ను ఎంపిక చేసారు .



**జీవీఎంసీ కౌన్సిల్ విప్ గా 6 వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మీ ప్రియాంక నియామకం**

## ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అనిల్ కుమార్ రాజు



సీతమ్మధార : గ్రేటర్ విశాఖ 14వ వార్డు బిలాల్ కాలనీలో ఎర్రా సత్తిబాబు అనే వ్యక్తి ఇటీవల అకస్మాత్తుగా మరణించారు. చాలా పేద కుటుంబం, అద్దె ఇంట్లో నివాసం.14వ వార్డు కార్పొరేటర్ కతారి. అనిల్ కుమార్ రాజు వాలంటీర్ ద్వారా విషయం తెలుసుకొని, ఎర్రా సత్తిబాబు భార్య ఎర్రా లక్ష్మికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ పేద కుటుంబానికి ప్రభుత్వ పెద్దల తో మాట్లాడి ఇళ్ళు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ,బాషా, వాలంటీర్ జ్యోత్స్నయాదవ్,కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 93వ వార్డులో పర్యటించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం, :- మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని జోన్ - 8, 93వ వార్డులో గల గణేష్ కోలనీ తదితర ప్రాంతాలలో కమిషనర్ డా. జి. సృజన ఆకస్మికంగా పారిశుధ్య

విభాగం వారు చేపడుతున్న పనులను తనిఖీ చేసారు. చెత్త సేకరణ, రోడ్లు, కాలువలు శుభ్రం చేయడం వంటి విషయాలను అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డు శానిటరీ కార్యదర్శులు విధులకు గైరు హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేసి, తగు క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు.పారిశుధ్య కార్మికులుతో మాట్లాడుతూ, నిర్ణయించిన ప్రణాళికా ప్రకారంగా పని చేస్తున్నదీ లేనిదీ అడిగితెలుసుకున్నారు. సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ ను పారిశుధ్య కార్మికులు నిర్వర్తించవలసిన విధుల ప్రణాళిక పట్టికను అడగగా, ఆయన చూపించకపోవడం వలన శానిటరీ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవలసినదిగా జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. సిబ్బంది నిర్వర్తించవలసిన కాలమాన సూచికను వెంటనే తయారు చేసి సమర్పించాలని ఎ.ఎం.ఓ.హెచ్. ను ఆదేశించారు.

ఈ పర్యటనలో ఎనిమిదవ జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఎ.ఎం.ఓ.హెచ్. లక్ష్మి తులసి, సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ తదితర జోనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# డా॥ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కె.కె రాజు



కంచరపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం కంచరపాలెం,కప్పరాడ శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, లిడా" బాబు జగ్జీవన్ రామ్ జయంతిలి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని డా" బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో 46,47 వార్డుల కార్పొరేటర్లు కటుమూరి సతీష్,కంటిపాము కామేశ్వరి,మాజీ కార్పొరేటర్లు సేనాపతి అప్పారావు,కె.వెంగళరావు,సుకుమార్,వసంతల అప్పారావు,కె.విజయ్,రాఘవులు,కె.చిన్న,జగ్జీవన్ రావు,గురువొజి,కనకరాజు,శ్రీ గౌరీ సేవా సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




విశాఖపట్నం : వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం నగర పార్టీ అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అలంపల్లి రాజబాబు నిర్వహణలో డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు (అవంతి) , విశాఖ పట్నం నగర మేయర్ గొలగని హరి వెంకట కుమారి శ్రీనివాస్, విశాఖ ఉత్తరం సమన్వయకర్తలు కే.కే రాజు , రాష్ట్ర మత్యకార కార్పోరేషన్ చైర్మన్ కోలా గురువులు , రాష్ట్ర నగరాల కార్పోరేషన్ చైర్మన్ సుజాత సత్యనారాయణ, మాజీ శాసనసభ్యులు తైనాల విజయ కుమార్ , పంచకర్ల రమేష్ బాబు, చింతలపూడి వెంకట రామయ్య , పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగ్గన్నాందం , పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి రవి రెడ్డి , కోస్తా ఆంధ్ర మైనార్టీ అధ్యక్షులు ఐ.హెచ్. ఫరూక్ , పార్టీ ముఖ్య నాయకులు అక్కరమాని వెంకట రావు , ద్రోణం రాజు శ్రీవత్స,రాష్ట్ర మత్యకార కార్పోరేషన్ డైరెక్టర్ పేర్ల విజయ చంద్ర , వార్డు కార్పొరేట్లు కంప హనుక్, రెయ్యి వెంకట రమణ , శశికల , మాసిపోగు మేరి రాజు , మాజీ కార్పొరేట్లు, వార్డు అధ్యక్షులు , పార్టీ ముఖ్య నాయుకులు తదితరులు పాల్గొన్నారు .



## శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానంద స్వామిని దర్శించుకున్న మేయర్ దంపతులు



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు సోమవారం, చిన్నముసిడివాడలోని విశాఖ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారిని కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. విశాఖ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం, శారదాపీఠంలో కొలువైన రాజ శ్యామలా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలును స్వీకరించారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



సీతమ్మధార : భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ సమక్షంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఆనాడు మన దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర,పార్లమెంట్,సిటీ నాయకులు,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు,బి.సి కార్పొరేషన్ డైరెక్టర్లు,బూత్ కన్వీనర్లు సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com